

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 16-06-2026 | సంపుటి - 29 | సంచిక -22 | రూ : 4 | పేజీలు: 8


## అమెరికా-ఇరాన్ డీల్..
# స్వాగతించిన మోదీ

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెర దించేందుకు అవగాహన
- హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు ప్రకటించిన ట్రంప్
- ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ.. శాంతి నెలకొనాలని ఆకాంక్ష

2లో






## మెట్రోను అడ్డుకుంటోంది
# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే

- రూ.13,600 కోట్ల రుణం విడుదల కాకుండా చేస్తున్నారు
- ఈ కుట్ర కేటీఆర్‌ది.. సహకరిస్తోంది కేంద్రమంత్రి
- గత పార్లమెంటు ఎన్నికల్లో తోడ్పాటుకు ఇప్పుడు భాజపా తిరిగి చెల్లింపు
- ఐఆర్ఎఫ్‌సీ నుంచి వెంటనే డబ్బు విడుదల చేయిస్తారా? లేదా?
- విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- రుణం రాకపోతే.. ఎల్ అండ్ టీతో ఒప్పందం ఆగిపోతుందని వెల్లడి

2లో

## విజయవంతంగా
# లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణి పరీక్ష

- లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ
- ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ప్రయోగం
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి రూపకల్పన
- భారత సుదూర లక్ష్య ఛేదన సామర్థ్యం పెరిగిందని వెల్లడి
- డీఆర్‌డీఓ బృందాన్ని



అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

2లో

## ఫుడ్ బ్రాండ్లపై
# ఎఫ్ఎస్ఎస్ఏఐ కొరడా..

- తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఫుడ్ కంపెనీలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసులు
- 'హెల్తీ', 'ఆర్గానిక్', 'వేగన్' వంటి పదాలపై తీవ్ర అభ్యంతరం
- లేబుళ్లపై ప్రకటనలకు, ఉత్పత్తికి పొంతన లేదని ఆరోపణ
- సుమారు 15 సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు వెల్లడి
- ఆహార భద్రతా చట్టాన్ని ఉల్లంఘించారని స్పష్టం చేసిన రెగ్యులేటర్

2లో



## 'సర్'పై సందేహాలా..
# ఇవిగో సమాధానాలు!

ఓటర్లు తరచూ అడుగుతున్న ప్రశ్నలకు బదులిచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం

2లో

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- వ్యవసాయ నిపుణులతో కేబినెట్ సబ్ కమిటీ భేటీ

## ఎగుమతి రకాలపై రైతులకు
# అవగాహన కల్పించాలి

హైదరాబాద్: అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఎగుమతి రకాల వరి సాగును రాష్ట్రవ్యాప్తంగా ప్రోత్సహించేందుకు రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ నిపుణులు ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సోమవారం ప్రజాభవన్‌లో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పరిస్థితులపై కమిటీ సమగ్రంగా సమీక్ష సమీక్షించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఆచార్యులు సమావేశంలో పాల్గొని రైతులకు అధిక లాభాలు ఇచ్చే ఎనిమిది ప్రత్యేక వరి రకాల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని ప్రతిపాదించారు. బీపీటీ 5204, తెలంగాణ సోనా (RNR 15048), కేఎన్ఎం1638, జై

తరువాయి 2లో



## కెనడా వెళ్లే భారతీయ విద్యార్థులకు షాక్..
# మారిన ఇమ్మిగ్రేషన్ రూల్స్

2లో



- మానిటోబా కీలక శాశ్వత నివాస మార్గం రద్దు
- భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం
- చదువు కంటే ఉద్యోగ అనుభవానికి ప్రాధాన్యం
- ఆరు నెలల పని అనుభవం కీలకం
- కెనడా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం

# మెట్రోను అడ్డుకుంటోంది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే

హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకోవడం వల్లనే రూ.13,600 కోట్ల మెట్రో రుణం విడుదల ఆగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే మొత్తం మెట్రో నిర్మాణాన్ని చేపడితే.. రాజకీయంగా నష్టపోతామని భారాస, భాజపాలు కుట్రచేస్తున్నాయని ఆరోపించారు. సచివాలయంలో సోమవారం సీఎం విలేకరులతో మాట్లాడారు. "మెట్రోను ఎక్కడికక్కడ ఛిన్నాభిన్నం చేయడానికి కుతంత్రాలు చేస్తున్నారు. కిషన్‌రెడ్డి వెనుక ఉన్నది కేటీఆర్. గత పార్లమెంటు ఎన్నికల్లో భారాస.. భాజపా అభ్యర్థులను గెలిపించడానికి సహకరించింది. ఇప్పుడు కిషన్‌రెడ్డి వారికి తిరిగి చెల్లించుకుంటున్నారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి.. మెట్రోను అభివృద్ధి చేయలేకపోయారు. దీంతో అది 9వ స్థానానికి పడిపోయింది. ఇప్పుడు మేము లాభాల బాటలోకి తీసుకొస్తే.. వాళ్లు ప్రజలకు చేసిన నష్టమంతా చర్చకు వస్తుందనే భయంతో ఈ కుట్రలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత మెట్రో రైల్ టేకోవర్ చేస్తేనే.. రెండోవిడత నిర్మాణం ఉంటుంది. మొదటి విడత టేకోవర్ చేయాలంటే.. ఒప్పందం ప్రకారం రూ.13,600 కోట్లు విడుదల చేయాలి. ఇప్పుడు సమాధానం చెప్పండి కిషన్‌రెడ్డి? ఇవాళ ఆ నిధులు విడుదల చేయిస్తారా? లేదా? 122 కి.మీ. మెట్రో రెండోదశకు కేంద్రం భాగస్వామ్యం తీసుకుంటుందా లేదా? ఎన్ఓసీ ఇస్తారా? జపాన్ బ్యాంక్ నుంచి ఐఆర్ఎఫ్‌సీకి విడుదలైన డబ్బులకు వడ్డీ ఎవరు కట్టాలి? ఆ లోన్ ఆపడానికి కారణమేంటి? మీరు బాధ్యత తీసుకుంటారా? లేదా? మన రాష్ట్రం నుంచి ఉన్న ఏకైక కేంద్ర క్యాబినెట్ మంత్రి మీరే కాబట్టి అడుగుతున్నా.

*** కేసీఆర్ హయాంలో మూడేళ్లు పక్కనపడింది**

వైఎస్ హయాంలో ఆనాటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి హైదరాబాద్‌కు మెట్రో ప్రాజెక్టు తీసుకొచ్చారు. రోశయ్య హయాంలో మొదటిదశకు ఒప్పందాలు జరిగాయి. 70 కి.మీ. నిర్మాణంతో 2017 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో మొదలైంది. తెలంగాణ వచ్చాక చారిత్రక కట్టడాల సాకుతో మెట్రో మొదటి దశను కేసీఆర్ అడ్డుకోవడంతో మూడేళ్లు పక్కనబడింది. రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు రూ.22 వేల కోట్లకు చేరింది. ప్రాజెక్టు ఆలస్యం, కొవిడ్ ప్రభావంతో ఎల్ అండ్ టీ సంస్థ నష్టాల్లో కూరుకుపోయింది.

*** అన్ని విధాలుగా యత్నించి.. చివరకు రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోకి..**

మెట్రో ఫేజ్ 2కు అనుమతించాలని కోరుతూ.. ప్రధానమంత్రి సహా పలువురు కేంద్రమంత్రులకు విజ్ఞప్తిచేశాం. అయితే ఫేజ్ 1 నిర్మించిన 'ఎల్ అండ్ టీ'నే..ఫేజ్ 2 నిర్మించాల్సి ఉంటుందని.. కేంద్రం నిబంధన పెట్టింది. ఈ ప్రతిపాదనకు ఎల్ అండ్ టీ అంగీకరించలేదు. రూ.30 వేల కోట్ల ఆస్తులు సృష్టించినా..ఏటా రూ.400 కోట్లు నష్టం వస్తుందని ఆ సంస్థ చెప్పింది. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఒక్కటే పరిష్కారమని సూచించింది. ప్రస్తుత నష్టాలు, భవిష్యత్‌లో పదేళ్ల పాటు ఇలాగే కొనసాగితే ఎదురయ్యే నష్టాలు.. తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని.. రూ.30 వేల కోట్ల మెట్రో ఆస్తులను ఎల్ అండ్ టీ సంస్థ.. రూ.15 వేల కోట్లకే రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. ఈ వ్యవహారంలో కేంద్రం తరఫున ఉత్తర్‌ప్రదేశ్ మెట్రో ఎండీ సుశీల్‌కుమార్‌ను నియమించింది.

# అమెరికా-ఇరాన్ డీల్..

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా కుదిపేసి, విస్తృత యుద్ధ భయాలకు కారణమైన ఈ వివాదం ముగింపు దిశగా సాగడం ఒక ముఖ్యమైన పరిణామం. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం పూర్తయినట్టు ప్రకటన చేశారు. చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అంతరాయానికి, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి కారణమైన పశ్చిమాసియా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనను నేను స్వాగతిస్తున్నాను. ఈ ఒప్పందం అమలుతో ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరించడంతో పాటు నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్యం సజావుగా సాగుతాయని భారత్ ఆశిస్తోంది. మిగిలిన అంశాలపై కూడా చర్చలు జరిగి, సుస్థిరమైన తుది ఒప్పందం కుదురుతుందని ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. మరో పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని చారిత్రక విజయంగా అభివర్ణించారు. "ఈ గొప్ప ఒప్పందం మొత్తం ప్రాంతానికి శాంతి, భద్రతను తెస్తుంది. గతంలో ఎందరో అధ్యక్షులు ఇరాన్‌తో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ప్రాంత నాయకులు, నిజమైన శాంతిని సాధించడంలో సహాయపడగల అధ్యక్షుడిని మొదటిసారి కనుగొన్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంపై శుక్రవారం అధికారికంగా సంతకాలు జరుగుతాయని, జలమార్గంలోని మైన్‌లను తొలగించే ప్రక్రియతో పాటే జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. వైట్ హౌస్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి పత్రాలు విడుదల కాలేదు. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా విధించిన ఆంక్షల వంటి దీర్ఘకాలిక సమస్యలపై ట్రంప్ తన పోస్టులలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి మాత్రం హర్మూజ్ జలసంధి ద్వారా వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత రవాణాను పునరుద్ధరించడమే ఈ ఒప్పందం తక్షణ లక్ష్యంగా కనిపిస్తోంది.

# ఎగుమతి రకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

హైదరాబాద్ : అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఎగుమతి రకాల వరి సాగును రాష్ట్రవ్యాప్తంగా ప్రోత్సహించేందుకు రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ నిపుణులు ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సోమవారం ప్రజాభవన్‌లో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పరిస్థితులపై కమిటీ సమగ్రంగా సమీక్ష సమీక్షించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఆచార్యులు సమావేశంలో పాల్గొని రైతులకు అధిక లాభాలు ఇచ్చే ఎనిమిది ప్రత్యేక వరి రకాల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని ప్రతిపాదించారు. బీపీటీ 5204, తెలంగాణ సోనా, కేఎన్ఎం1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ, డబ్ల్యూజీఎల్ 962, డబ్ల్యూజీఎల్ 44, జేజీఎల్ 1798 రకాల వంగడాలు దేశీయంగా మాత్రమే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఈ రకాల బియ్యానికి అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ వంటి దేశాల్లో అధిక ఆదరణ ఉందని, అందువల్ల ఎగుమతులకు అత్యంత అనుకూలమని శాస్త్రవేత్తలు కమిటీకి వివరించారు. ఈ పంటలను సాగు చేస్తే మార్కెట్‌లో మద్దతు ధర (MSP) కంటే కూడా ఎక్కువ ధర లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. విత్తనాల కొరత లేకపోవడంతో పెద్ద ఎత్తున సాగు విస్తరణకు ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెరగాలంటే మార్కెట్ ఒడిదొడుకుల నుంచి రక్షణ కలిగించే ఈ 8 రకాల సాగును మాత్రమే ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులను ఈ దిశగా చైతన్యపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సివిల్ సప్లై అధికారులు కూడా సమావేశంలో కీలక అంశాలను ప్రస్తావించారు.

# కెనడా వెళ్లే భారతీయ విద్యార్థులకు షాక్..
## మారిన ఇమ్మిగ్రేషన్ రూల్స్

కెనడాలో చదువుకుని అక్కడే శాశ్వత నివాసం పొందాలని భావించే వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు మానిటోబా ప్రావిన్స్ ఊహించని షాకిచ్చింది. చదువు పూర్తయ్యాక నేరుగా పర్మినెంట్ రెసిడెన్సీ (పీఆర్) పొందేందుకు ఉపయోగపడుతున్న కీలక ఇమ్మిగ్రేషన్ మార్గాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కెనడా ప్రభుత్వం విదేశీ విద్యార్థులు, తాత్కాలిక వలసదారుల విషయంలో నిబంధనలు కఠినతరం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. మానిటోబా ప్రావిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ (ఎంపీఎన్‌పీ) కింద అమల్లో ఉన్న 'కెరీర్ ఎంప్లాయ్‌మెంట్ పాత్‌వే' (సీఈపీ)ను వెంటనే అమల్లోకి వచ్చేలా రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు మానిటోబాలో కనీసం ఏడాది పాటు చదివి, అర్హత కలిగిన ఉద్యోగం సంపాదిస్తే పీఆర్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ముఖ్యంగా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఈ మార్గాన్ని ఎక్కువగా వినియోగించుకునేవారు. ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడంతో విద్యార్థులు ఇతర ఇమ్మిగ్రేషన్ మార్గాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇకపై చదువు మాత్రమే సరిపోదని, స్థానిక ఉద్యోగ అనుభవానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని మానిటోబా స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 'స్కిల్డ్ వర్కర్ ఇన్ మానిటోబా' ప్రోగ్రామ్ కింద కనీసం ఆరు నెలలు ఒకే యజమాని వద్ద పూర్తి స్థాయి ఉద్యోగం చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనుంది. అంటే విద్యార్హతల కంటే ఉద్యోగ అనుభవం, స్థానిక కార్మిక మార్కెట్‌తో అనుసంధానం కీలకంగా మారనున్నాయి. భారతీయ విద్యార్థులకు ఈ నిర్ణయం ప్రత్యేకంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మానిటోబాలో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. తక్కువ జీవన వ్యయం, మంచి విద్యాసంస్థలు, సులభమైన పీఆర్ అవకాశాల కారణంగా చాలా మంది ఈ ప్రావిన్స్‌ను ఎంచుకుంటున్నారు. అయితే తాజా నిర్ణయంతో కెనడాలో స్థిరపడాలనుకునే విద్యార్థులు ఇకపై చదువుతో పాటు ఉద్యోగ అనుభవం సంపాదించడంపైనా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఫుడ్ బ్రాండ్లపై ఎఫ్‌ఎస్ఎస్ఏఐ కొరడా

'ఆరోగ్యకరం', 'సేంద్రియం' వంటి ఆకర్షణీయమైన పేర్లతో వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్నాయన్న ఆరోపణలపై పలు ఆహార ఉత్పత్తుల కంపెనీలకు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నోటీసులు జారీ చేసింది. ఉత్పత్తుల లేబుళ్లు, బ్రాండ్ పేర్ల విషయంలో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం 2006ను ఉల్లంఘిస్తున్నారని ఈ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ చర్యకు సంబంధించిన వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ జూన్ 14న అధికారికంగా ప్రకటించింది. 'హెల్తీ', 'జీరో మైదా', 'ఆర్గానిక్', 'వేగన్' వంటి పదాలను ఎలాంటి ఆధారాలు, అనుమతులు లేకుండా ఉపయోగిస్తున్నారని ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తించింది. సుమారు 15 సంస్థలు లేదా ఉత్పత్తులకు ఈ నోటీసులు అందాయి. హెల్తీ మాస్టర్, ఇమామీ హెల్తీ అండ్ టేస్టీ, ది హెల్తీ ఫ్యాక్టరీ వంటి బ్రాండ్ల పేర్లలో 'హెల్తీ' అనే పదం వాడటంపై సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. అదేవిధంగా, టూ బ్రదర్స్ ఆర్గానిక్ ఫామ్స్, ఆర్గానిక్ విజ్డమ్ వంటి సంస్థలు అవసరమైన ధ్రువీకరణ లేకుండా 'ఆర్గానిక్' పదాన్ని వాడుతున్నాయని ఆరోపించింది. స్టోరియా జ్యూస్ దానిమ్మ రసంలో కేవలం 4 శాతం పండ్ల గుజ్జు మాత్రమే ఉన్నప్పటికీ, పూర్తి పండ్ల రసం అనే భ్రమ కల్పిస్తోందని పేర్కొంది. మరికొన్ని బ్రాండ్లు 'జీరో మైదా', 'ట్రూ విటమిన్', 'ప్లాంట్ బేస్డ్ వేగన్' వంటి గుర్తింపు లేని క్లెయిమ్స్‌తో వినియోగదారులను మోసం చేస్తున్నాయని ఎఫ్ఎస్ఎస్ఏఐ వివరించింది. ఈ నేపథ్యంలో, కంపెనీలన్నీ తమ లేబులింగ్, ప్రకటనల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించింది. కేవలం బ్రాండ్ పేరును చూసి కాకుండా, ప్యాకెట్లపై ఉండే పోషకాల పట్టిక, వాడిన పదార్థాల జాబితాను పరిశీలించి ఉత్పత్తులను కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించింది. ఈ చర్యతో ప్యాకేజ్డ్ ఫుడ్ రంగంలో పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.

# ఆర్చరీలో డబుల్ గోల్డ్.. ధీరజ్ పై ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసలు

విజయవాడకు చెందిన యువ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్ 3 పోటీల్లో ధీరజ్ రెండు స్వర్ణ పతకాలు సాధించి చరిత్ర సృష్టించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ధీరజ్ అసాధారణ ప్రదర్శన కనబరిచారు. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కుంకుమ్ అనిల్ మోహోద్‌తో కలిసి దక్షిణ కొరియా అగ్రశ్రేణి జోడీని ఓడించి స్వర్ణం కైవసం చేసుకున్నారు. అనంతరం అదే రోజు జరిగిన పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఫైనల్‌లో ఒలింపిక్ పతక విజేత లీ వూసియోక్‌పై 73 తేడాతో ఘనవిజయం సాధించి, తన కెరీర్‌లో తొలి వ్యక్తిగత వరల్డ్ కప్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఘనతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. "బలమైన ప్రత్యర్థులపై అద్భుత ప్రదర్శన కనబర్చి ధీరజ్ సాధించిన ఈ విజయం రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికి గర్వకారణం. ఈ ఘనత ఎందరో యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది" అని పేర్కొన్నారు. ధీరజ్‌తో పాటు కుంకుమ్ మోహోద్‌ను, భారత బృందాన్ని కూడా ఆయన అభినందించారు. భారత ఆర్చరీ రంగానికి ఈ విజయం ఒక మైలురాయిగా నిలిచింది. దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, ఒక భారతీయ పురుష ఆర్చర్ వరల్డ్ కప్‌లో వ్యక్తిగత స్వర్ణ పతకం సాధించడం విశేషం.

# విజయవంతంగా లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణి పరీక్ష

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (DRDO) మరో కీలక మైలురాయిని అధిగమించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణి (LRLACM)ని సోమవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ఫ్లైట్ టెస్ట్ నిర్వహించారు. ఈ ప్రయోగం నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తిగా చేరుకుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా క్షిపణి గమనాన్ని పర్యవేక్షించినట్లు పేర్కొంది. ఈ విజయంతో సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించే భారత సామర్థ్యం మరింత పెరిగినట్లయింది. రక్షణ కార్యదర్శి, డీఆర్‌డీఓ చైర్మన్ రాజేష్ కుమార్ సింగ్‌తో పాటు భారత నౌకాదళం, వాయుసేనకు చెందిన ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. LRLACM క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ బృందాన్ని, పరిశ్రమ భాగస్వాములను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. డీఆర్‌డీఓ ప్రయోగశాలలు, భారత పరిశ్రమ భాగస్వాములతో కలిసి ఈ క్షిపణిలోని అన్ని ఉపవ్యవస్థలను దేశీయంగానే అభివృద్ధి చేశాయి. బెంగళూరులోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ADE) నోడల్ లేబొరేటరీగా వ్యవహరించింది. ఈ విజయం 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో కీలక ముందడుగు అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెండు రోజుల క్రితమే డీఆర్‌డీఓ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (BMD), యాంటీషిప్ క్షిపణులను వరుసగా పరీక్షించిన విషయం తెలిసిందే.

# 'సర్'పై సందేహాలా.. ఇవిగో సమాధానాలు!

హైదరాబాద్: రాష్ట్రంలో ఈ నెల 25 నుంచి చేపట్టబోయే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్‌సర్)పై ఓటర్లలో పెద్దఎత్తున సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పార్టీల నుంచి కూడా పలు విజ్ఞప్తులు అందుతున్నాయి. ఓటర్లు వలస వెళ్లడం, మృతి చెందిన వారి పేర్లను తొలగించకపోవడం, మరో చిరునామాకు మారడం వంటి వాటిపై సమగ్ర సర్వే జరిపి అనర్హులను తొలగించి.. అర్హులను జాబితాలో చేర్చే ప్రక్రియనే ఎస్ఐఆర్ అని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఓటర్లు తరుచూ అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

*** ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఎలా చేపడతారు?**

బీఎల్‌వోలు ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు సందర్శిస్తారు. ఓటరుకు రెండు ఎన్యూమరేషన్ పత్రాలను అందిస్తారు. ఆ పత్రాలను ఎలా నింపాలో వారు వివరిస్తారు. నింపిన రెండు పత్రాల్లో ఒకటి బీఎల్‌వో తీసుకుని, రెండో పత్రాన్ని రశీదుగా అందిస్తారు. ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https:voters.eci.gov.in లోకి వెళ్లి ఆన్‌లైన్‌లోనూ ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపొచ్చు.

*** ఆన్‌లైన్ ఎన్యూమరేషన్ పత్రం ఎలా పూరించాలి?**

కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ఎన్యూమరేషన్ పత్రం అందుబాటులో ఉంటుంది. ఓటరు గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న మొబైల్ నంబరు లేదా ఎపిక్ కార్డు నంబర్‌ను ఉపయోగించి పోర్టల్‌లోకి లాగిన్ కావాలి. కాగానే మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేయడం ద్వారా full enumeration form అనే శీర్షిక కింద ఉన్న ఆప్షన్‌ను ఎంచుకొని వివరాలు నమోదు చేయాలి. ఓటరు జాబితాలోని పేరు, వారి ఆధార్ కార్డులోని పేరుకు సరిపోలిన ఓటర్లకు మాత్రమే ఈ సౌకర్యం ఉంటుంది.

*** బీఎల్‌వో ఇంటికి రాకపోయినా, ఎన్యూమరేషన్ పత్రాన్ని అందించకపోయినా ఓటర్లు ఏం చేయాలి?**

బీఎల్‌వో ఇంటికి వచ్చిన సమయంలో ఓటరు లేకపోతే కుటుంబంలో మేజర్ అయిన సభ్యుడికి ఎన్యూమరేషన్ పత్రాన్ని అందిస్తారు. ఆ సభ్యుడి ద్వారా కూడా నింపిన పత్రాన్ని బీఎల్‌వోకు అందించవచ్చు. ఒకవేళ ఓటరుకు నేరుగా ఎన్యూమరేషన్ పత్రం అందకపోతే https://ceotelangana.nic.in వెబ్‌సైట్‌లో బీఎల్‌వో నంబరు ఉంటుంది. ఫోన్ చేసి సంప్రదించవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్(బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో) ద్వారానూ సంప్రదించవచ్చు.

*** ఎన్యూమరేషన్ పత్రాన్ని పూరించడంలో ఇబ్బందులు ఎదురైతే ఏం చేయాలి?**

బీఎల్‌వో మొదటి సారి పత్రాన్ని అందించినప్పుడే ఎలా పూరించాలో వివరిస్తారు. అయినా సందేహాలు ఉంటే రెండోసారి ఇంటిని సందర్శించినప్పుడు సహాయం చేస్తారు. ఎన్యూమరేషన్ పత్రంలో సవరణలకు కొత్త ఫారాన్ని పొందాలన్న నిబంధన లేదు. ఏవైనా మార్పులు ఉంటే తప్పుగా రాసిన పత్రంలోనే సవరించి స్పష్టంగా మరోసారి వివరాలు నమోదు చేయవచ్చు.

*** ఎస్ఐఆర్-2002 ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో ఎలా తెలుసుకోవాలి?**

కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన https:voters.eci.gov.in లేదా https://ceotelangana.nic.in పోర్టల్‌లోకి వెళ్లి 'సెర్చ్ బై ఎలక్టర్స్ డీటెయిల్స్' ఆప్షన్‌లో వివరాలను తెలుసుకోవచ్చు. పార్టలవారీగా ఓటర్ల జాబితా సమాచారం పీడీఎఫ్ రూపంలోనూ అందుబాటులో ఉంటుంది. బీఎల్‌వోల వద్ద కూడా ఆ పోలింగ్ బూత్‌కు సంబంధించిన జాబితా ఉంటుంది.

*** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసిన వ్యక్తి పేరు ఎస్ఐఆర్ 2002 ఓటర్ల జాబితాలో లేకుంటే ఏం చేయాలి?**

ఎస్ఐఆర్ 2002 జాబితాలో పేరు లేకపోతే ఆ సమయంలో ఓటరుగా నమోదు చేసుకోలేదని అర్థం. ఇలాంటి సందర్భాల్లో వారి తల్లిదండ్రులు/నాయనమ్మ, తాతయ్యల ఓటు వివరాలను సేకరించి ఎన్యూమరేషన్ పత్రంలోని సంబంధిత కాలమ్‌లో పూరించవచ్చు. ఇందుకోసం బూత్ స్థాయి అధికారి సాయం తీసుకోవచ్చు.

*** ఓటరు కొత్త ప్రాంతానికి మారినట్లయితే చిరునామాను ఎలా అప్‌డేట్ చేస్తారు?**

జులై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించిన తర్వాత చిరునామాలో మార్పులు చేసుకోవచ్చు. చిరునామాను అప్‌డేట్ చేయడం కోసం ఓటరు ఫారమ్ 8 ద్వారా ఈఆర్వోకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఫారాలను జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాల సమయంలో పరిశీలిస్తారు. ఈ మార్పులను తుది జాబితాలో చేరుస్తారు.

*** ఎన్యూమరేషన్ పత్రం కాలమ్‌లోని అంశాల్లో అన్ని వివరాలను తప్పనిసరిగా నింపాలా?**

ఎన్యూమరేషన్‌లో ఆధార్ నంబరును అడుగుతారు. ఇది తప్పనిసరి మాత్రం కాదు. ఈ పత్రంలో కేటాయించిన స్థలంలో ఇటీవల తీసుకున్న ఫొటోను అంటించాలి.

*** 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటరు ఎస్ఐఆర్‌లో భాగంగా జాబితాలో తన పేరును చేర్చడానికి దరఖాస్తు చేసుకోవచ్చా?**

బీఎల్‌వో ఇచ్చే ఫారమ్ 6తో పాటు నమోదు కొరకు డిక్లరేషన్ పత్రాన్ని కొత్త ఓటరు నింపాలి. ఈ పత్రాలు బీఎల్‌వోల వద్ద అందుబాటులో ఉంటాయి. వీటిని జులై 31 నుంచి ఆగస్టు 30 మధ్య పరిశీలిస్తారు. ఈఆర్వో తుది నిర్ణయం తీసుకుంటారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండే కొత్త ఓటర్లు తమ పేరును నమోదు చేసుకోవచ్చు.

*** ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపడం, ఓటర్ల వివరాలు వెతకడంలో సమస్యలు ఎదురైతే ఇంకా ఎక్కడ సహాయం తీసుకోవచ్చు?**

బీఎల్‌వోలు ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతారు. అలా కాకుండా ఓటర్ల టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబరు 1950ను కూడా సంప్రదించవచ్చు. ఈసీఐనెట్ యాప్‌లోని 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో' సదుపాయాన్నీ ఉపయోగించుకోవచ్చు.

*** ఓటరు, ఆయన కుటుంబ సభ్యులు మొత్తం ఊరిలో అందుబాటులో లేకపోతే ఎలా సమర్పించాలి?**

ఇలాంటి సమయంలో ఆన్‌లైన్‌లో తమ ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించి ఆ ఊరిలో ఉన్న చిరునామాతోనే దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎన్యూమరేషన్ పత్రం తిరిగి ఇవ్వకపోతే ఏమవుతుంది?**

ఓటరు ఎవరైనా ఎన్యూమరేషన్ పత్రం తీసుకుని తిరిగి ఇవ్వకపోతే గైర్హాజరు/మృతి చెందడం/వేరే ప్రాంతానికి వెళ్లిపోవడం/రెండు చోట్ల ఓటు ఉండడం తదితర వివరాలపై బీఎల్‌వోలు ఆరా తీస్తారు.

# రెడ్డిపల్లిలో నూతన ప్రీప్రైమరీ పాఠశాల ప్రారంభం



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ, ప్రజాస్ఫూర్తి : నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీప్రైమరీ పాఠశాలను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ప్రారంభించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అలాగే విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, వార్డు సభ్యుడు మహేష్ గౌడ్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు ఎరువులను వ్యతిరేకిద్దాం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: దేశంలో, రాష్ట్రంలో వస్తున్న నకిలీ విత్తనాలు, ఎరువులను, ఎరువులకు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ మండల 6వ మహాసభ మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో అమరుడు చారు భద్రయ్య నగర్ లో నిర్వహించారు. మహాసభకు మండల అధ్యక్షులు జంగిలి సోమనరసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరల కోసం రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కంపెనీలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యారని నిరసన వ్యక్తం చేశారు. తొలకరి వర్షాలు పడటంతో రైతులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. రైతులకు సరైన విత్తనాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని సబ్సిడీపై బీసీలకు విత్తనాలు అందించాలని సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు కొనసాగిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొమురెల్లి సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా దేవి రెడ్డి వెంకన్న ప్రధాన కార్యదర్శిగా లెంకల ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఆలకుంట్ల ఎల్లయ్య, కోశాధికారిగా లింగంపల్లి లింగయ్య, సభ్యులుగా హేమ్లా, వెంకన్న, డబ్బా బ్రహ్మం, గూడూరు లక్ష్మయ్య, వజ్జ దుర్గయ్య, మంగ రమేష్, భూక్య కస్నా, జుజ్జురు వెంకట్ నారాయణ ఎన్నుకున్నారు.

# రెండేళ్ల తర్వాత తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ లోని 8వ వార్డులోఉన్న డి ఎన్ టి పి ఎస్ బాబూనాయక్ తండా బడి పునః ప్రారంభించారు. గతం లో ఇరువురు ఉపాధ్యాయులతో నిర్వహిం చబడిన ఈ పాఠశాల గత రెండేళ్ల క్రితం విద్యార్థుల నమోదు లేదనే కారణంగా మూసివేశారు. తమ బడిని తెరిపించాలని స్థానిక తల్లిదండ్రులు తీపి జెఎసి జిల్లా కలెక్టర్ కి ప్రజావిజ్ఞాతుల రోజున ప్రాతినిధ్యం చేయగా ఈనెల 9న జిల్లా విధాశాఖ అధికారి, మండల విద్యాధికారి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, టీపీజేఏసీ బాధ్యులు కలిసి సర్వే నిర్వహించి కొంతమంది విద్యార్థులను గుర్తించారు. సోమవారం గుర్తించబడిన ఐదుగురు విద్యార్థులతో పాఠశాలను పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వార్డ్ కౌన్సిలర్ భూక్యా పార్వతి భాస్కర్ నాయక్, బీజేపీ నాయకులు డాక్టర్ ధరంసోత్ సీతారామ్ నాయక్, ఉపాధ్యాయురాలు దీప్తి, టిపి జేఏసీ నాయకులు మైస శ్రీనివాసులు, షేక్ జానీ, అంగన్వాడీ టీచర్ వసంత,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళితుల ఇనాం భూములపై అక్రమాల ఆరోపణలు

* ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు....




ప్రజాస్ఫూర్తి, కొంపల్లి : దుండిగల్ గండి మైసమ్మ మండలం దూలపల్లి డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 150/1లో ఉన్న తమ ఇనాం భూమిపై అక్రమాలు జరిగాయని సురకొంటి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. బాధితుల కథనం ప్రకారం.... తమకు చెందిన 2 ఎకరాల 14 గుంటల భూమిలో కొంత భాగాన్ని జీపీఏ ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి, పహాణిలో మ్యూటేషన్ నమోదు చేయించుకున్నారని పేర్కొన్నారు. అదే పత్రాల ఆధారంగా నకిలీ ఓఆర్సీ పొందడంతో పాటు భూమిని నాలా కన్వర్షన్ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. రఘువీర్ సింగ్ పేరిట ఉన్న 137 ఖాతా నంబర్ భూమికి తమ ఇనాం భూములతో ఎలాంటి సంబంధం లేదని సురకొంటి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ భూమిని ఆధారంగా చేసుకుని జరిగిన రిజిస్ట్రేషన్లు చెల్లవని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. అధికారులు అవినీతికి పాల్పడి దళితులకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి

* జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై, పాఠశాలలు రీ ఓపెన్ అయినందున విద్యాశాఖ, పంచాయతీ, మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను నిరంతరం పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికే 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురుషోత్తం లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని అధికారులు అత్యంత బాధ్యతగా స్వీకరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, చట్ట నిబంధనల ప్రకారం అర్హులకు తక్షణమే న్యాయం చేయాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మొదటి రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని, మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎక్కడా రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు ప్రధానంగా భూ సమస్యలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ పథకం మరియు స్థానిక మున్సిపాలిటీ, పంచాయతీ సమస్యలపై కలెక్టర్కు వినతి పత్రాలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ( 215 ) దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల వారీగా కంప్యూటరైజ్ చేసి, సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేశారు. నిర్ణీత కాలవ్యవధిలోగా వీటికి పరిష్కారం చూపి, నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని, దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) అదనపు కలెక్టర్ ఇంచార్జ్ స్థానిక సంస్థల పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేరడ–గాదిరెడ్డిపల్లె
# అనుసంధాన బ్రిడ్జి నిర్మాణానికి రైతుల గళం

* 100 మందికి పైగా రైతులతో కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు కాసోజు శంకరాచారి నేతృత్వంలో భారీ ర్యాలీ
* సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. అధికారులకు వెంటనే ఆదేశాలు



నల్లగొండ. ప్రజాస్ఫూర్తి : ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏముంది..? దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మా బ్రిడ్జి కల ఎప్పుడు నెరవేరుతుంది..?" అంటూ నేరడ-గాదిరెడ్డిపల్లె గ్రామాల రైతులు, ప్రజలు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యపై మరోసారి గళమెత్తిన ఇరు గ్రామాల ప్రజలు, రైతులు కాసోజు శంకరాచారి నాయకత్వంలో భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాసోజు శంకరాచారి మాట్లాడుతూ నేరడ-గాదిరెడ్డిపల్లె గ్రామాల ప్రజలకు కనీస అనుసంధాన బ్రిడ్జి సౌకర్యం లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా, అధికారుల పర్యటనలు జరిగినా ప్రజల కష్టాలు మాత్రం మారలేదన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న ఈ ప్రాంత రైతులు తమ పొలాలకు వెళ్లాలన్నా, పండించిన పంటలను మార్కెట్‌కు తరలించాలన్నా నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వ్యవసాయం, విద్య, వైద్యం, రవాణా రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని వివరించారు. రైతుల గోడును శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసినట్లు కాసోజు శంకరాచారి తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో పాటు ఇతర అధికారులను రైతుల సమక్షంలోనే స్థల పరిశీలన నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ భరోసా ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ స్పందనపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తమ పోరాటానికి ఫలితం దక్కే రోజు దగ్గరపడిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మర్ల రాజ్యలక్ష్మి, ఆవుల సైదమ్మ, మంద యశోద, ఆవుల యాదమ్మ, ఆవుల కవిత, వల్లపు పద్మ, వల్లపు సుజాత, చిరుగోని సాలమ్మ, తీగల కృష్ణారావు, తీగల వెంకటరావు, రామగిరి వసంతరావు, మర్ల ఉమారెడ్డి, ఆవుల నరసింహ, ఆవుల శ్రీను, వల్లపు శ్రీశైలం, చిరుగోని మల్లేష్, కడారి శంకర్, వల్లపు వెంకన్నలతో పాటు గ్రామ నాయకులు మర్ల రామ్‌రెడ్డి, గంజి కృష్ణయ్య, సన్యాసిరావు, మంద వేణుగోపాల్‌రెడ్డి, ప్రిన్స్ రమేష్‌బాబు, మిరియాల మురళీకృష్ణ, గంజి గోవర్ధన్, వీరమల్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ అభివృద్ధే నా ధ్యేయం

* ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం:
* మాజీ కార్పొరేటర్ చల్లా ఇంద్రజిత్ రెడ్డి:



ప్రజాస్ఫూర్తి, నిజాంపేట్ : ప్రగతి నగర్‌లో చాలా కాలంగా నెలకొన్న తాగునీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి సోమవారం సమగ్ర వినతిపత్రాన్ని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ కు అందజేశారు. ప్రధానంగా ఎలిఫెంట్ జంక్షన్, కెనరా బ్యాంక్ జంక్షన్, డాలర్ హిల్స్ జంక్షన్ వద్ద పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రధాన పైప్‌లైన్ లీకేజీలు, 100 ఫీట్ రోడ్‌లో దెబ్బతిన్న సీఆర్ఎస్ చాంబర్ పునర్నిర్మాణంతోపాటు వివిధ ప్రాంతాల్లో నెలలుగా కొనసాగుతున్న నీటి లీకేజీలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో అధికారులు ప్రగతి నగర్‌కు ప్రస్తుతం హైదర్‌నగర్ రిజర్వాయర్ బోరంపేట సోర్స్‌ల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని వివరించగా హైదర్‌నగర్ రిజర్వాయర్ సోర్స్ నుంచి సాధారణంగా 8 నుండి 10 ఎంఎల్డి నీరు రావాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 2 నుండి 3 ఎంఎల్డి మాత్రమే అందుతోందని ఇంద్రజిత్ రెడ్డి అధికారులకు తెలిపాడు. మరోవైపు బోరంపేట సోర్స్ నుంచి సుమారు 10 ఎంఎల్డి నీటి సరఫరా జరుగుతోందని వెల్లడించారు. ప్రగతి నగర్‌కు ప్రస్తుతం అందుతున్న నీటి పరిమాణాన్ని పెంచాలని ఆయన ప్రత్యేకంగా కోరగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సంతోష్ గారు సానుకూలంగా స్పందిస్తూ సాధ్యమైనంత ఎక్కువ నీటి సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎలిఫెంట్ జంక్షన్ పనులు పూర్తయిన వెంటనే ప్రగతి నగర్ ఫస్ట్ లేఔట్, సెకండ్ లేఔట్ ప్రాంతాలకు నీటి సరఫరా గణనీయంగా మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నేను ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా కెనరా బ్యాంక్ జంక్షన్ వద్ద 400 మి.మీ. మరియు 350 మి.మీ. పైప్‌లైన్‌ల అనుసంధానం పూర్తయితే గ్రావిటీ ద్వారా నీటి సరఫరా జరిగి, పంపింగ్ అవసరం తగ్గి, నీటి పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అధికారులు వివరించారు.

# కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు బోధనోపకరణాలు పంపిణీ



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మండల పరిధిలోని నదీమ్‌నగర్ గ్రామంలోని కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొని విద్యార్థినులకు బోధనోపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్నల్ సంతోష్ బాబుకు ఘన నివాళి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: నాలుగేండ్ల కింద దేశ ఉత్తర సరిహద్దుల్లో చైనాతో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన మన తెలుగువాడు కల్నల్ సంతోష్ బాబుకు గాదె రుక్మారెడ్డి పాఠశాల బృందం ఘనంగా నివాళులు అర్పించింది. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాదె రుక్మారెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కల్నల్ సంతోష్ బాబు వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ చైనా రాజ్య విస్తరణ కాంక్షతో ప్రపంచ పోలీసు పాత్ర పోషించాలనే దుర్బుద్ధితో తన ధ్వంస జ్ఞానం, తనదగ్గరున్న మదమెక్కిన మిల్ట్రీ బలంతో ఇరుగుపొరుగు దేశాలను భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. అందులో భాగంగానే అరేండ్ల కింద ఇదే రోజున లడక్ ప్రాంతంలోని గల్వాన్ లోయలో పహారా కాస్తున్న మన దేశ సైనికుల మీద హఠాత్తుగా ఈటెలు, కత్తులు, ఇనుప రాడ్లు, లోహపు ముండ్ల లాంటి మారణాయుధాలతో దాడి చేసి చైనా తన ఆటవిక ప్రవృత్తిని చాటుకొందన్నారు. ఈఘటనలో ఇరవై మంది భారత సైనికులు చనిపోవడం అత్యంత బాధాకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఫెడరేషన్ లీడర్ పోలెపాక వెంకన్న, పాఠశాల సిబ్బంది హరి ప్రసాద్, స్వామి, వీరన్న, రఘు, రాధిక, వసీమ, జ్యోత్స్న, సరస్వతి, సుధారాణి, ప్రభావతి, రేణుక, మౌనిక, శిరీష, ఉమామ, వెన్నెల, శ్వేత, అర్పిత, పూజిత తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

– ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సంస్థను స్థంభింపజేసే స్థాయిలో ఆందోళనలు చేపడతామని, ఈ నెల 22 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం పీవీకే-5 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కార్మికుల సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావించవద్దన్నారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పులు, ఇన్‌కమ్ ట్యాక్స్ తొలగింపు, సొంత ఇంటి స్థలాల కేటాయింపు, డిపెండెంట్ ఉద్యోగాలు వంటి సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం మొండివైఖరి కొనసాగిస్తే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉద్ధతమవుతాయని, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడబోమని మిరియాల రంగయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యక్షులతోపాటు కత్తెర్ల రాములు, సహాయ కార్యదర్శి గట్టయ్యతో పాటు పలువురు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పదును పెడుతున్న రేష్విత్ గౌడ్



ప్రజాస్ఫూర్తి, భైంసా : వేసవి సెలవుల్లో రంగుల ప్రపంచం.. పెయింటింగ్‌లో అదరగొడుతున్న రేష్విత్ గౌడ్ వేసవి సెలవులు వచ్చాయంటే చాలు పిల్లలు, యువత ఆటపాటలతోనో, మొబైల్ ఫోన్లతోనో కాలక్షేపం చేయడం సాధారణం. కానీ లోకేశ్వరం మండలం.హవర్గ గ్రామానికి చెందిన రేష్విత్ గౌడ్ , మాత్రం తన వేసవి సెలవులను ఎంతో సృజనాత్మకంగా మార్చుకున్నాడు. చిన్నతనం నుంచే పెయింటింగ్ పై ఉన్న ఆసక్తితో, ఈ సెలవుల్లో తన ప్రతిభకు మరింత పదును పెట్టాడు. తెల్లటి కాన్వాస్‌పై రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. హవర్గ గ్రామానికి చెందిన కైరీ మారుతి గౌడ్ రత్నమాల ద్వితీయ.పుత్రుడు రిశ్వేత్ గౌడ్ ప్రకృతి పరమైన వంటి వైవిధ్యమైన చిత్రాలను అద్భుతంగా గీస్తున్నాడు. కేవలం కాలక్షేపం కోసమే కాకుండా, తన ఆలోచనలకు రంగుల రూపం ఇస్తూ ఈ సెలవులను సద్వినియోగం చేసుకోవడం పట్ల స్థానికులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెలవులను వృథా చేయకుండా ఇలాంటి కళలను నేర్చుకోవడం అందరికీ ఆదర్శనీయమని పలువురు కొనియాడుతున్నారు.

# నకిలీ కరెన్సీ నోట్ల తయారీ – చలామణి ముఠా బట్టబయలు

* ఇద్దరు నిందితుల అరెస్టు
* నకిలీ కరెన్సీ, ప్రింటర్, స్కానర్, పల్సర్ బైక్ స్వాధీనం.

నల్లగొండ, ప్రజాస్పూర్తి : నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేసి, రద్దీగా ఉన్న షాపులు,సంతలు మరియు కౌంటర్ వద్ద వృద్ధులు ఉన్న దుకాణాలను లక్ష్యంగా చేసుకుని చలామణి చేస్తున్న ఇద్దరు నిందితులను చండూర్ పోలీసులు అరెస్టు చేసినట్లు నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి తెలిపారు సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండూర్ పోలీస్ స్టేషన్లోకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బెజవాడ రాజీవ్ @ రాజు, ఫ్లాట్ నెం. 506, కంచర్ల టవర్స్, ఏచూరి గార్డెన్ సమీపంలో, మిర్యాలగూడ రోడ్, నల్గొండ. దుర్గం పావని స్వస్థలం నివాసం,టేకుమట్ల గ్రామం, సూర్యాపేట మండలం,జిల్లా. వీరి ఇరువురు కలిసి ఈనెల 12న చండూర్ మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన ఆవుల కిరణ్ చండూర్ టౌన్‌లోని శ్రీ మాధురి మిల్క్ సెంటర్ వద్ద పాలు విక్రయిస్తుండగా, సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో నిందితుడు రాజీవ్



అలియాస్ రాజు అక్కడికి వచ్చి పాల ప్యాకెట్ కొనుగోలు చేసి రూ.500 నోటు ఇచ్చాడు.ఆ నోటు నకిలీ అని గుర్తించిన ఫిర్యాదుదారుడు ఆవుల కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో, చండూర్ సీఐ టి. రాము ఆధ్వర్యంలో, చండూర్ ఎస్ఐ జె. శివకుమార్ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి కేసును త్వరితగతిన ఛేదించారన్నారు. ఇట్టి నకిలీ నోట్ల చలామణి కేసు దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం. ఈ రోజు అనగా సోమవారం ఉదయం 10.గంటల సమయంలో పైన తెలిపిన నిందితులను వారు ఉంటున్న ఫ్లాట్ నెంబర్ 506, కంచర్ల టవర్స్, ఏచూరి గార్డెన్ దగ్గరలో, మిర్యాలగూడ రోడ్డు, నల్గొండ లో పట్టుబడి చేసి విచారించగా నేరస్థులు రాజీవ్, అతని భార్య పావని లు వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన నకిలీ నోట్లు తయారు చేయడం గురుంచి యూట్యూబ్ లో వీడియొ లు చూసి నేర్చుకొని, దానికి కావలసిన ప్రింటర్, పేపర్ ను ఆన్లైన్ లో కొనుగోలు చేసి నకిలీ నోట్లు తయారు చేస్తూ చలామణి చేస్తునాము అని, దీని వలన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రబావం పడుతుందని తెలిసిన కూడా చేసినాము అని తెలిపారు. నిందితుడు బెజవాడ రాజీవ్ గత నేర చరిత్ర 01 హత్య కేసు, 01 హత్యాయత్నం కేసు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్,తొర్రూర్ పోలీస్ స్టేషన్,కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్,గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్,జనగాం పోలీస్ స్టేషన్,అద్దంకి పోలీస్ స్టేషన్,సుబేదారి పోలీస్ స్టేషన్ లతో కలిపి మొత్తం 07 నకిలీ నోట్ల చలామణి కేసులు నమోదు కాగా మిర్యాలగూడ I టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ నమోదై ఉందన్నారు.నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు నకిలీ రూ.500 నోట్లు - 15, నెంబర్ లేని పల్సర్ బైక్ 3.HP కంపెనీ ప్రింటర్ & స్కానర్100, బాండ్ పేపర్స్ 20 కట్ చేసిన పేపర్ ముక్కలు, ఒక కత్తెర, ఒక స్పార్కెల్ పెన్ రెండు స్టీల్ స్కేలులు ఉన్నాయన్నారు.ఈ కేసును నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో, చండూర్ సీఐ టి. రాము ఆధ్వర్యంలో త్వరితగతిన ఛేదించిన ఎస్ఐ జె. శివకుమార్ , వారి సిబ్బంది ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ ఆనంద్ రెడ్డి, శివరాం కృష్ణ, నరేందర్, ఉపేందర్‌లను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : యమ దయాకర్



ప్రజాస్పూర్తి, నల్గొండ : 48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్పొరేటర్ యమ కవిత భర్త యామ దయాకర్ పుట్టినరోజు సందర్భంగా క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా యమ దయాకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి విరివిగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా 48వ డివిజన్ ను పరిశుభ్రమైన డివిజన్ గా ప్లాస్టిక్ రైతు డివిజన్ గా హరితమైన ఆహ్లాదకరమైన డివిజన్ గా మార్చాలని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మంచాలపు శ్రీనివాస్, దాసరి వెంకట్, జీనుగుల శివ, తోట భగత్, గడగోజు విజయ్, చిన్న బోయిన గణేష్, మిరియాల శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధి ప్రజా సంక్షేమంపై శ్వేత పత్రం విడుదల



మహబూబాబాద్, (ప్రజాస్పూర్తి) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేసముద్రం రోడ్ లో గల బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు అభివృద్ధి, ప్రజాసంక్షేమం, విశ్వాసంపై శ్వేత పత్రం విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వాసం,అభివృద్ధి ప్రజా సంక్షేమం మూడు అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఏర్పడి నేటికి 12 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ప్రపంచ అగ్ర రాజ్యాల సరసన భారతదేశ నిలవడంలో నరేంద్ర మోడీ పాత్ర కీలకం పోషించారు. విశ్వాసం తన కృషితో విశ్వాసాన్ని పటిష్టం చేశారు. కోట్లది మంది కార్యకర్తలు అంకితభావం ప్రజల విశ్వాసం భారతీయ జనతా పార్టీ గొప్ప బలమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వద్దిరాజు రామచంద్రరావు,జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు,గద్దం అశోక్ కుమార్,వార్డు కౌన్సిలర్ శ్రీదేవి,చిట్యాల వెంకన్న, ఇందుభారతి, రేష్మ జయేందర్,సురేష్,పద్మ,బాలునాయక్,సరోజ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై.. బీఆర్ఎస్‌లో చేరిన 50 మంది నాయకులు



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం, (ప్రజాస్పూర్తి): నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం తునికి గ్రామపంచాయతీ పరిధిలోని హరిచంద్ తండాకు చెందిన దాదాపు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తమ రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో వారు గులాబీ కండువా కప్పుకుని అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.హరిచంద్ తండా అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. పార్టీలో చేరిన నాయకులు ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న నందిగామ ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్

* సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్



ప్రజాస్పూర్తి , షాద్నగర్: నందిగామ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్ రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ కావడంతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ స్వామి గౌడ్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్, శాలువాలు కప్పి, పూలమాలలు వేసి శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, శ్రీనివాస్ గౌడ్ నందిగామలో పనిచేసిన కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తన విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో కూడా మరింత ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల సుపరిపాలన దేశ వికాసానికి నిదర్శనం

: కాసం వెంకటేశ్వర్లు



జనగామ, ప్రజాస్పూర్తి : జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన "12 సంవత్సరాల సుపరిపాలన వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళనం" మేధావుల సదస్సులో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం గత 12 ఏళ్లలో విశేష అభివృద్ధిని సాధించిందన్నారు. జన్ ధన్ ఖాతాలు, పక్కా ఇళ్ల నిర్మాణం, తాగునీటి కనెక్షన్లు,ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. 2014కు ముందు అవినీతి, నిలిచిపోయిన ప్రాజెక్టులు, భద్రతా సవాళ్లు దేశాన్ని వెనక్కి నెట్టాయని, ప్రస్తుతం యూపీఐ డిజిటల్ చెల్లింపులు, వందే భారత్ రైళ్లు, ఎక్స్ ప్రెస్‌వేలు, సర్జికల్ స్ట్రైక్స్, భవ్య రామ మందిర నిర్మాణం వంటి కార్యక్రమాల తో భారత్ ప్రపంచ వేదిక పై గౌరవ ప్రదమైన స్థానం సంపాదించిందన్నారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్, ములుగు సెంట్రల్ యూనివర్సిటీ, రామగుండం ఫెర్టిలైజర్స్, జాతీయ రహదారులు,వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్‌టైల్ పార్క్, జహీరాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ వంటి అనేక ప్రాజెక్టులను అందించిందని తెలిపారు. అయినప్పటికీ కేంద్రం ఏమీ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కే.వి.ఎల్.ఎన్ రెడ్డి, ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, భావన నవీన్ రెడ్డి, పిట్టల సత్యం, బల్ల శ్రీనివాస్, బొజ్జపల్లి సుభాష్, దేవర ఎల్లయ్య, హరిచంద్ర గుప్తా, కె. శ్రీనివాస్, బొమ్మకట్ట అనిల్, పెద్దోజు జగదీష్, శశిధర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎనుగల ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, మల్లికార్జున్, సట్ల వెంకటరమణ,ఈర్ల నవీన్,మైపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

* హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్



భువనగిరి, ప్రజాస్పూర్తి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం వి. సి హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు , ఎంపీడీవో, ఏఈలు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా హౌసింగ్ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, ఇప్పటి పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో,పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. గృహప్రవేశాలు పురోగతిని త్వరగా పూర్తిచేయాలని అని ఆదేశించారు. మరియు 2 వ విడత లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.మండలాలలో నిరుపేదలైన పూరి గుడిసెలలో, డేరా, రేకుల ఇండ్ల లో నివసించే వారిని గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పూరిగుడిసెల్లో, డేరా, రేకుల షేడ్ లలో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, హౌసింగ్ పీడీ అలివేలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాను మెరుగుపరచాలి

* బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



జీడిమెట్ల, ప్రజాస్పూర్తి : తాగునీటి సరఫరాను మెరుగుపరిచేలా చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణ నగర్, బాల్ రెడ్డి నగర్ లలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో పర్యటించి మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా త్రాగునీటిలో మురుగునీరు కలవడంతో త్రాగడానికి నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని అన్నారు. కాలనీలో లో ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం మూలంగా త్రాగడానికి నీళ్లు సరిపోక నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే గారి దృష్టికి రామకృష్ణ నగర్ కాలనీవాసులు తీసుకువచ్చారు. అదేవిధంగా బాల్ రెడ్డి నగర్ లో లో ప్రెజర్ తో త్రాగునీటి సరఫరా అవడంవల్ల తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో పెండింగ్ లో సిసి రోడ్డు పనులను చేపట్టడంతో పాటు కాలనీ పార్క్ వద్ద విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే ని కోరారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లో ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం వల్ల కాలనీలోని చివరి ఇంటి వరకు నీరు అందడం లేదన్నారు. త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ భద్రు, వాటర్ వర్క్స్ డీజీఎం ప్రసాద్ రావు, ఇంజనీరింగ్ ఏఈ గోపాలకృష్ణ, ఎలక్ట్రికల్ రవీందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్య ప్రభ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్ల కంటి బాలయ్య, ఎండి.నజీరుద్దీన్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, దిలీప్ గౌడ్, కొత్త నరసింహారెడ్డి, రామకృష్ణ నగర్ కాలనీవాసులు కనకయ్య, శ్యామ్, రమేష్, ప్రసాద్, సాగర్ రాములు, సాయిలు, బాల్ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుర్గా రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, భాను, కృష్ణ, బి. కృష్ణమూర్తి చారి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు



ప్రజాస్పూర్తి,నల్గొండ : బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తిప్పర్తి మాజీ జెడ్పిటిసి జనహృదయనేత బడుగు బలహీన వర్గాల యువ నాయకుడు డాక్టర్ తండు సైదులు గౌడ్ జన్మదిన సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న గడియారం సెంటర్లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తండు సైదులు గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నలగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దన్నంపల్లి సత్తయ్య ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి నేత ,రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు సతీష్ కుమార్ ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ ,బీసీ యువజన సంఘం జిల్లా నాయకుడు అంబటి శివకుమార్ ,అనత నాగరాజుగౌడ్ ,గడగోజు విజయాచారి ,చిన్నోజు రాజుచారి, పులిపాటి జీవన్ ,కొంపెల్లి రామన్న గౌడ్, కర్నాటి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

* బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, ప్రజాస్పూర్తి : ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్ మాదేవపురంలోని కైలాష్ హిల్స్ లోని కైలాశేశ్వరుడిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సందేశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు యాదయ్య, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర మూర్తి, వసంత బాబు, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మూసాఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, తారా సింగ్, మసూద్, చిన్న చౌదరి, రాములు గౌడ్, దూలప్ప, నవీన్ దండుగుల, ప్రసాద్, శ్రవణ్, గౌస్, జునైద్, సయ్యద్ రంజాన్, భాస్కర్ ముదిరాజ్, రవికిరణ్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్ర్రాలలో పిల్లల పేర్లను నమోదు చేసుకోవాలి

* సిడిపిఓ రేణుక



జగద్గిరిగుట్ట, ప్రజాస్పూర్తి : అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల పేరును నమోదు చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సిడిపిఓ రేణుక సూచించారు. మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి వాటా కార్యక్రమాన్ని సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ రేణుక, బిఆర్ఎస్ నాయకురాలు కొలుకుల శశికళ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం తో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సూపర్ వైజర్ శ్రీదేవి, కాంగ్రెస్ నాయకురాలు వరమ్మ, బీఆర్ఎస్ మహిళ నాయకురాలు అండాలు, సుశీల, అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, రేణుక, సత్యలక్ష్మి, శ్యామల, ఉమారాణి, సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

* **టి యు సి ఐ పాలేరు డివిజన్ అధ్యక్షులు గోసు పుల్లయ్య**



పాలేరు, ప్రజా స్ఫూర్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల జీవో 6 ప్రకారం 14 నుంచి 18 వేల రూపాయల వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని లేదా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పాలేరు డివిజన్ అధ్యక్షులు గోస్ పుల్లయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం తిరుమలాయపాలెం మండలం డిటి సుధీర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,732 గ్రామ పంచాయతీలలో 54,200 ఆన్లైన్లో నమోదైన వారితోపాటు మరో 6000 మంది నమోదు కాని వర్కర్స్ గ్రామపంచాయతీలలో పనిచేస్తు నారు .రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూలు జీవోలను రద్దు చేస్తూ మూడు జోన్లుగా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త వేతనాల పెంపుదల ప్రకటించారు .రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తెస్తున్న వేలాదిమంది గ్రామపంచాయతీ వర్కర్స్ ను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్స్ గా గుర్తించి పెంచిన జీతాలను వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నాం అనేక సంవత్సరాల నుండి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా ఇన్సూరెన్స్ లేకుండా ఆ భద్రత భావంతో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్ అమలు చేయాలని కోరుతున్నాం నేడు నెలకు 9500 మాత్రమే జీతాలు లభిస్తు ఉన్నాయి కనుక కార్మికులు కట్టాల్సిన ప్రావిడెంట్ ఫండ్ వాటాను కూడా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కత్తుల బిక్షం, తిరికొండ రమేష్, చుంచు ఎల్లయ్య, చుంచు ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీకే5 గనిలో పేలుడు.. షార్ట్ ఫైరర్‌కు తీవ్ర గాయాలు

* **బ్లాస్టింగ్ వేళ ప్రమాదం.. హైదరాబాద్‌కు తరలింపు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి భూపాలపల్లి ఏరియాకు చెందిన కేటీకే 5 భూగర్భ గనిలో సోమవారం జరిగిన ప్రమాదం కలకలం రేపింది. బొగ్గు ఉత్పత్తి కోసం నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ పనుల సమయంలో పేలుడు సంభవించడంతో ఓ షార్ట్ ఫైరర్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన కార్మికుడిని తొలుత ఏరియా ఆస్పత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. సమాచారం మేరకు.. కేటీకే 5 గనిలో తొలి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న షార్ట్ ఫైరర్ శ్రీరాముల ప్రదీప్ 13వ లెవెల్‌లో బ్లాస్టింగ్ ప్రక్రియ చేపడుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతని చేతిలో ఉన్న పేలుడు పదార్థం ఆకస్మికంగా పేలడంతో ఎడమ చేతికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి అక్కడి కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన తోటి సిబ్బంది వెంటనే స్పందించి గాయపడిన ప్రదీప్‌ను గని వెలుపలికి తీసుకువచ్చారు. అనంతరం భూపాలపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో హైదరాబాద్‌లోని ప్రత్యేక వైద్యశాలకు తరలించినట్లు సమాచారం.ఘటనపై సింగరేణి అధికారులు అత్యవసరంగా విచారణ ప్రారంభించారు. పేలుడు ఎలా సంభవించింది? భద్రతా నిబంధనల అమలులో ఏమైనా లోపాలున్నాయా? అనే కోణాల్లో ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు ఇంకా వెల్లడికాలేదు.ఇదిలా ఉండగా, భూగర్భ గనుల్లో తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలు కార్మికుల భద్రతపై ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా పేలుడు పదార్థాల నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలుపై మరింత అప్రమత్తత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో సింగరేణి గనుల్లో భద్రతా వ్యవస్థలపై మరోసారి చర్చ మొదలైంది.

# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీతో విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజేఐజేయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి సమాచార వారధులుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు మాత్రం అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజులు భారీగా పెరిగిపోవడంతో జర్నలిస్టులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో పనిచేస్తున్న విలేకరుల ఆదాయం పరిమితంగా ఉండటంతో విద్యా భారం మరింత పెరుగుతోందన్నారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వారి పిల్లలకు ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక విధానం రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్, సుధాకర్, రామారావు, పవన్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొని వినతిపత్రానికి మద్దతు తెలిపారు..

# టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి


* **జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్**




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో టెట్ పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి దశరథనాయక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో టెట్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీరవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో టెట్ పరీక్షలు జూన్ 16 నుంచి 22, వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందని, అభ్యర్థులు ఉదయం 8.30 గంటల లోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులు మధ్యాహ్నం 1.30 గంటల లోపు హాజరు కావాలని తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. జిల్లాలో ఎస్పీఆర్ స్కూల్‌లో మాత్రమే పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు, మొత్తం 1,304 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు, అభ్యర్థులకు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.అత్యవసర వైద్య సేవల కోసం ఒక హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖకు ఆదేశించారు. పరీక్షల సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండేలా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం తలెత్తిన సందర్భంలో జనరేటర్ సౌకర్యం సిద్ధంగా ఉంచాలని తెలిపారు.టెట్ పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని డీఆర్ఓ కోరారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర రావు ,డి సూపర్డెంట్ స్వర్ణలత, పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ నీలం రెడ్డి, రాంబాబు, సీఎల్ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

* **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**



ప్రజా స్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షను జిల్లాలో పటిష్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ డి ఎస్ పి అశోక్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించే నీట్ పరీక్షలు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 353 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష ఉంటుందని, అభ్యర్థులను ఉదయం 11 గంటలకు నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని, 1.30 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. అభ్యర్థులు 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అడ్మిట్ కార్డు, గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోను అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు సరిపడా కుర్చీలు, టేబుళ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అవసరమైన మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని, ఆర్ టి సి అధికారులు సమయానుకూలంగా బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష విధులు నిర్వహించే సిబ్బంది తప్ప ఇతరులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని, పరీక్షను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి బందోబస్తు మధ్య పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీట్ పరీక్షల సిట్ సమన్వయకర్త నరసింహస్వామి, పరీక్ష కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు, విద్య, వైద్య, విద్యుత్, ఆర్ టి సి, రవాణా, అగ్నిమాపక, శాఖల అధికారులు, తహసిల్దార్ రియాజ్ అలీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ నిధుల్లో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

* **పరిశ్రమల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అంకిత్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా మంజూరు చేసే నిధుల్లో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, ఐటీసీ తదితర పరిశ్రమల ప్రతినిధులతో సీఎస్ఆర్ నిధుల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టాల్సిన కొత్త పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు పాఠశాలల్లో తరగతి గదుల అభివృద్ధి, ఫర్నిచర్, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు, డిజిటల్ విద్యా సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలకు సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, రోగుల సౌకర్యాల కల్పనకు పరిశ్రమలు సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణకు అవసరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న వినతులు, ఫిర్యాదులు, స్థానిక అవసరాల ఆధారంగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సీఎస్ఆర్ నిధులను వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల ప్రతినిధులు తమ సంస్థల ద్వారా ఇప్పటివరకు చేపట్టిన సీఎస్ఆర్ కార్యక్రమాల వివరాలను వెల్లడించగా, భవిష్యత్తులో చేపట్టనున్న పనులపై చర్చించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, సంబంధిత శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధి, భద్రత, సంక్షేమం పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా అభివృద్ధి, భద్రత, సంక్షేమం పై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం జిల్లా కేంద్రం లోని సమీకృత కలెక్టరేట్ లో పలు సమీక్ష సమావేశాలు నిర్వహించి రహదారి భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, ఉపాధి హామీ, వనమహోత్సవం, పల్స్ పోలియో కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని,గోవర్ధన గిరి జంక్షన్, నెల్లుట్ల, రఘునాథపల్లి ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు మెరుగు పర్చాలని సూచించారు. పాఠశాలల వద్ద వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని, స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మత్తు పదార్థాల నియంత్రణ పై నిర్వ హించిన సమావేశం లో ప్రతి పాఠశాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, పాఠశాలల సమీపంలో గుట్కా, పొగాకు విక్రయాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. యువత లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష లో వారం రోజుల్లో వన మహోత్సవం పూర్తి చేయాలని, గ్రామ,మండల స్థాయి లోనే ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి వారం కనీసం 20 ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కా వాలని సూచించారు. పల్స్ పోలియో 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 33,651 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. 293 పోలియో బూ త్‌లు,16 మొబైల్ బృందాలు,15 ట్రాన్సి ట్ పాయింట్లు ఏర్పాటు చేసి సమగ్ర కా ర్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించా రు. అనంతరం "ఏక్ పేడ్ మా కే నామ్ సోయింగ్ టూ గ్రోయింగ్ 2026" కార్యక్ర మానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంర క్షించాలని పిలుపునిచ్చారు.జిల్లాలో హ రిత వాతావరణం పెంపొందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల భద్రత, ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమస్యలను క్షేత్రస్థాయి లోనే పరిష్కరించడం ద్వారా జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశాలల్లో ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి పి ఎస్ పాఠశాలలను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్




భువనగిరి, ప్రజాస్ఫూర్తి : సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని భాగాయత్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ .పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తరగతి గదుల పరిశుభ్రత, తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుత్ సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.విద్యార్థులకు పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, పాఠశాల ప్రారంభం కావడంతో విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భైంసాలో ప్రవేట్ స్కూల్స్ దోపిడి అరికట్టాలి

* **ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వినర్ కైరి శశిధర్**



ప్రజాస్ఫూర్తి, భైంసా : భైంసా పట్టణంలో పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ట్రస్మ పనిచేస్తుందని ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వినర్ కైరి శశిధర్ అన్నారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్మల్ జిల్లా భైంసా శాఖ ఆధ్వరంలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వినర్ కైరి శశిధర్ మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు స్టేట్ హాస్టల్స్ కో కన్వీనర్ గంగా ప్రసాద్ పైన తప్పుడు ఆరోపణలుతో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు ప్రెస్ మీట్ నిర్వహించారన్నారు. భైంసా నగరంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్లో అధిక ఫీజులు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ ,పెన్నులు పెన్సిళ్లు, అమ్ముతున్నారని, విద్యా సేవలు అందిస్తున్నామని బూటకపు మాటలు చెప్పుకొని విపరీతమైన దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు కూడా ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారన్నారు. కొన్ని ప్రవేట్ స్కూల్స్ వేదం స్కూల్స్, గౌతమ్ స్కూల్స్, సంస్కార్ స్కూల్స్, విపరీతమైన దోపిడీకి పాల్పడి విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థి సంఘాలు పేద విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. విద్యను వ్యాపారంగా చేస్తున్న మీలాంటి వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులకు విద్యార్థి సంఘం నాయకులు ఎప్పుడు శత్రువులెక్కని కనబడుతుంటారన్నారు. పాఠశాలలు మీ ప్రవేట్ ఆస్తులు కావు అవి పూర్తిగా పిల్లల తల్లిదండ్రుల డబ్బులతో నడిచే సంస్థలు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలకు పోయే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ ముడపల్లి దినేష్ ,జిల్లా నాయకులు అక్షయ్, కార్తీక్, అజయ్,రాంచరణ్, గౌతమ్, సందీప్,మధు, గణేష్,దుర్గ దాస్, వర్మ, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ కార్యక్రమం పై ఏఈఆర్వోలకు ఏఎల్ఎంటిలకు జిల్లా స్థాయి శిక్షణ



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: అర్హత గల ఏ ఒక్క ఓటరుని వదలకుండా, అనర్హులు అయిన ఓటరు లేకుండా చేయాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో మధ్యాహ్నం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం మీద ఎఈఆర్ఓ లకు ఎఎల్ఎంటీ లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రేపటి నుండి నిర్వహించబోయే మండల స్థాయి శిక్షణ కార్యక్రమం గురించి డిఎల్ఎంటి లు చక్కని శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం ద్వారా ఖచ్చితమైన కొత్త ఓటర్ల జాబితా సిద్ధం చేయడం దీని ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. అదేవిదంగా తహసీల్దార్లు అందరు ఎఈఆర్ఓ గా తమ డ్యూటీ చక్కగా నిర్వహించి ఎలాంటి తప్పులు లేకుండా మంచి ఓటరు లిస్ట్ తయారు చేయించాలని చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకా రెడ్డి , ఆర్డిఒ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి , డిఎల్ఎంటీ లు హరినాథ్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎఈఆర్ఓ లు, ఎఎల్ఎంటీ లు , బీఎల్ఓ , సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# వెంకట్రాంపురం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బండ్ల నరేష్ మాదిగ



గరిడేపల్లి , ప్రజాస్ఫూర్తి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని వెంకట్రాంపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ నిర్మాణం జరిగింది. 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడం జాతిని అన్ని విధాలుగా ముందు నడిపించాలని దృఢ సంకల్పంతో గో టు విలేజ్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, గరిడేపల్లి మండల ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ సూచనల మేరకు మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో కోఇన్చార్జి, మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్ మాదిగ,ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి మాదిగ, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్ మాదిగ, గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్ మాదిగ, మచ్చ వేణుమాదిగ, పిట్ట నాగరాజు మాదిగ వారి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేశారు. వెంకట్రఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్ల నరేష్ మాదిగ ను ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా రాయబారపు వీరయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బండ్ల వేణుమాదిగ, కోశాధికారిగా బండ్ల యోగానందం మాదిగ, ప్రచార కార్యదర్శిగా బొజ్జ వెంకటేష్ మాదిగ లను నియమించారు. సోషల్ మీడియా రాయబారపు సుకుమార్ మాదిగ, గౌరవ అధ్యక్షులుగా రాయబారపు శ్రీరాములు మాదిగ, బండ్ల ఆనందరావు మాదిగ, రాయబారపు శ్రీను మాదిగ, సలహాదారులుగా రాయబారపు సురేష్ మాదిగ, బండ్ల ప్రభాకర్ మాదిగ, రాయబారపు రామకృష్ణ మాదిగ లను నియమించడం జరిగింది. 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడం జాతిని అన్ని విధాలుగా ముందు నడిపించాలని దృఢ సంకల్పంతో గో టు విలేజ్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇట్టి కమిటీలో కార్యవర్గ సభ్యులుగా రాయబారపు శ్యామ్ మాదిగ, బొజ్జ అశోక్ మాదిగ, బండ్ల ప్రవీణ్ మాదిగ,రాయబారపు దావీదు మాదిగ నియమించారు.

## కేసుల పురోగతి సకాలంలో అప్‌లోడ్ చేయాలి

* **నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సిసిటిఎన్ఎస్ పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సకాలంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అధికారులతో సోమవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సకాలంలో పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైన్లు, యూజీడీ లైన్ల డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలి

* **మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**




నల్లగొండ, ప్రజా స్ఫూర్తి : వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మేయర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. శరత్ చంద్ర నగరంలోని 5, 38, 42 డివిజన్లలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైన్ల డీసిల్టింగ్ పనులు, భూగర్భ మురుగునీటి (యూజీడీ) లైన్ల శుభ్రపరిచే కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించే పనులను, అలాగే గల్పర్ మిషన్ల సహాయంతో యూజీడీ లైన్లలో పేరుకుపోయిన మట్టి, చెత్త, వ్యర్థాలను తొలగించే పనులను పరిశీలించారు. వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎక్కడా నీటి నిల్వలు ఏర్పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.డ్రైన్లు, మ్యాన్‌హోల్స్, యూజీడీ లైన్ల డీసిల్టింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించేందుకు పారిశుధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా డ్రైనేజీ సమస్యలు, నీటి నిల్వలు లేదా పారిశుధ్య లోపాలు గమనించిన వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాసరలో ఇద్దరు యువకుల అదృశ్యం

* **ఆందోళనలో తల్లిదండ్రులు**




ప్రజా స్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా బాసర గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, ఆస్టం అఖిల్ , పర్వతొల్ల బోజన్న, గత రెండు రోజులుగా కనిపించకుండా పోయినట్లు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై బాసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. అంబేద్కర్ కాలనీకి చెందిన ఈ యువకులు, బాసర రైల్వే స్టేషన్ నుండి దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో కామారెడ్డి జిల్లాకు ఉపాధి కోసం వెళ్లారు. అక్కడ పని దొరకకపోవడంతో తిరిగి ప్రయాణమయ్యారు. అయితే, బాసర రైల్వే స్టేషన్‌లో దిగాల్సి ఉండగా, వారు మహారాష్ట్ర వైపు వెళ్లిపోయినట్లు స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.యువకుల ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడంతో, వారి కుటుంబ సభ్యులు మహారాష్ట్రలోని నాందేడ్,పర్భని, జాల్న వంటి ప్రాంతాలలో గాలించారు. అయినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు.దీంతో, బాసర , మహారాష్ట్రలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.తమ పిల్లలు ఎక్కడున్నా త్వరగా ఇంటికి రావాలని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో కష్టపడి వారిని చదివించినా, పని చేస్తామని వెళ్లిన పిల్లల క్షేమంపై ఆందోళన చెందుతున్నారు. స్నేహితులు, బంధువులు రెండు రోజులుగా సమాచారం సేకరిస్తున్నా ఫలితం లేదని, బిక్కుబిక్కుమంటూ యువకుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

## ఫేక్ నెంబర్ ప్లేట్‌తో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

* **ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు: ఎస్ ఐ జి.జ్యోతి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఫేక్ నెంబర్ ప్లేట్ తో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ ఐ జి.జ్యోతి తెలిపారు. ఒక ట్రాక్టర్ పేరుతో డీడీ చెల్లించి, వేరొక ట్రాక్టర్‌కు ఫేక్ నెంబర్ ప్లేట్ బిగించి, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి మానేరు వాగులో నుంచి అక్రమంగా, దొంగతనంగా ఇసుకను నింపుకొని ముస్తాబాద్ వైపు తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోతుగల్ గ్రామంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు డ్రైవర్, యాజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చడం లాంటివి చేస్తే ట్రాఫిక్, నియమ, నిబంధనల ప్రకారం చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలి

* **కలెక్టరేట్ ముందు బీఆర్ఎస్ ఆందోళన**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ దెబ్బతిన్న ధోనికి తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సోమవారం మెదక్ కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ ధోని కొట్టుకుపోయిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,500 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ధోని దెబ్బతిని సంవత్సరం గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ద్వారా తిమ్మానగర్, మక్తా భూపతిపూర్, గుట్టకిందిపల్లి,శివాయిపల్లి, మల్కాపూర్ తండా, వెంకటాపూర్, కొంటూర్ గ్రామాల రైతులు ప్రత్యక్షంగా,పరోక్షంగా ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కాల్వ ద్వారా మెదక్ పట్టణ పరిధిలోని గోసముద్రం, పిట్లంబేస్, బంగ్లా చెరువులు కూడా నిండుతాయని వివరించారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు,వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

* **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: వనాలు పర్యావరణ పరిరక్షణకు వరాలు అని మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకొని ఈనెల 18వ తేదీ నుండి వన మహోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఆస్తి పన్ను వసూలలో కలెక్టరేట్ కార్యాలయ నిర్వహణ కమిటీల ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులను ఆదేశించారు .సోమవారం ప్రజావాణి అనంతరం వివిధ శాఖల అధికారులతో వనమహోత్సవ కార్యక్రమం, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఆస్తి పన్ను వసూలు , ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత సంబంధిత విషయాల పై అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జోజి డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులందరూ తమ భాగస్వామ్యం ద్వారా విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, పచ్చదనాన్ని పెంపొందించడానికి వన మహోత్సవం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఈనెల 18 నుండి వన మహోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వక్చువల్ గా ప్రారంభిస్తున్న నేపథ్యంలో మన జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. అటవీ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మున్సిపల్ శాఖ, వివిధ సంక్షేమ శాఖలు వ్యవసాయ, విద్యా, తదితర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 31.95 లక్షల మొక్కలను నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో నగర్ వన్ యోజన పార్కులో ఈనెల 18న వన మహోత్సవ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ శాఖల వారీగా రివ్యూ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆస్తి పన్ను వసూలలో భాగంగా కలెక్టరేట్ నిర్వహణ కమిటీల ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత డిఆర్ఓ ను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వివిధ విభాగాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని కార్యాలయాలు కలెక్టర్ ఆకస్మిక పర్యటనలలో అపరిశుభ్రంగా ఉన్న కార్యాలయాల అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బిడి కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

* **టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుల కట్ట రాజన్న డిమాండ్**



ప్రజా స్ఫూర్తి, భైంసా : తెలంగాణ ప్రగతిశీల బిడి వర్కర్స్ యూనియన్ టీయూ సీఐ ఆధ్వర్యంలో కుబీర్ మండలం చాత గ్రామంలోని బీడీ సెంటర్ లో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బిడి వర్కర్స్ యూనియన్ టియూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న మాట్లాడుతూ గత 54 ఏళ్లుగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ, బీడీ కార్మికుల హక్కులకై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు నెలకు 15,000/రూ" వేతనం దాటిన వారికి రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న ప్రొఫెషనల్ ట్యాక్స్ ను రద్దు చేయాలని,బీడీ ప్యాకర్స్ ప్రభుత్వ ఉద్యోగులు కారు కాబట్టి, కాయ కష్టం చేసి జీవనం సాగిస్తున్న కార్మికులు కాబట్టి ప్రొఫెషనల్ ట్యాక్స్ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై 28% శాతం జిఎస్ఎస్టీ విధించడంతో మరియు బీడీ కట్ట పే పుర్రె ఎముకల గుర్తులను ముద్రించడంతో బీడీ పరిశ్రమ నిర్వీర్యం అయిపోతుంది. బీడీ ఉత్పత్తులు తగ్గిపోవడంతో రోజుకు 810 రోజుల పని లభిస్తుంది కనుక బీడీ కార్మికులను అదుకోవలసింది పోయి ట్యాక్సుల పేరుతో నష్టపరచడం సిగ్గుచేటని అన్నారు.బీడీ కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన బీడీ కార్మికులకు 2016 /రూ" జీవన భృతి అందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం బీడీ కార్మికులను చిన్న చూపు చూస్తూ బీడీ పరిశ్రమను అంధకారంలోకి నెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన భృతి ఇస్తున్నట్టు.కేంద్ర ప్రభుత్వం కూడా బీడీ కార్మికులకు 6000/ రూ" జీవన భృతి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీయుసిఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎమ్.బక్కన్న, రామ లక్ష్మణ్ లు , బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలి

* **అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 66 దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు.ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి, వచ్చే సోమవారం నాటికి పరిష్కార చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు రశీదులు అందజేయాలని సూచించారు. అలాగే, దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని చెప్పారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకుని నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని, ఆలస్యం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్వో వసంతకుమారి, ఆర్డీఓ హరికృష్ణ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు డ్రైనేజీల నిర్మాణల ప్రొసీడింగ్ కాపీలు అందజేత



ప్రజా స్ఫూర్తి,భైంసా : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో సుమారు 60 లక్షలకు పైగా సిసి రోడ్డు పనులు , డ్రైనేజీ పనులు మంజూరు చేసి ఇచ్చినందుకు మన ప్రియతమ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకీ ముధోల్ మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విఠల్ రెడ్డికీ, లోకేశ్వరం మండల తరపున నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుర సర్పంచ్ ముత్తగౌడ్, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి,కనకాపూర్ మాజీ సర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రాజారెడ్డి, చిన్నయ్య,నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆహార భద్రతపై తనిఖీలు చేపట్టాలి

* **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లా వ్యాప్తంగా ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డీఎల్ఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆహార భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పదిహేను 15 రోజులకు ఒకసారి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు. వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు అందేలా పాలు, పాల ఉత్పత్తుల విక్రయదారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిత్యవసర పాలు, నూనెలు, మాంసం, గుడ్లు, స్వీట్లు, మరియు సిద్ధం చేసిన ఆహార పదార్థాలపై నిఘా పెంచి, నమూనాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. 65వ జాతీయ రహదారిపై ఉన్న హోటళ్లు, దాబాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఆహార నాణ్యతను పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో కేసులు నమోదైన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. సమాజానికి హానికరమైన నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తుల తయారీ, నిల్వ, రవాణా మరియు అమ్మకాలపై ఆహార భద్రత, పోలీస్, మరియు ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఆహార భద్రత , ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం జిల్లాలోని చిన్న, పెద్ద ప్రతి ఆహార వ్యాపార నిర్వాహకుడు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. నియోగదారుల్లో చైతన్యం తేవడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజారోగ్య పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కల్తీ ఆహారం లేదా నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తే గూగుల్ ప్లే స్టోర్ లోని ఫుడ్ సేఫ్టీ కనెక్ట్ యాప్ ద్వారా గానీ, లేదా జిల్లా ఆహార భద్రతా కార్యాలయం 9133291926, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం 08684222666, రాష్ట్ర ఆహార భద్రతా హెల్ప్‌లైన్ 9100105795, 04021111111 హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ కోరారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మంతాల కృష్ణారెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతికి తక్షణ స్పందన..
# దివ్యాంగుడికి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేత



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు జిల్లా పరిపాలన వెంటనే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోంది. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు నారగోని యాకయ్య జీవనోపాధి కోసం బ్యాటరీ ట్రై సైకిల్ మంజూరు చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతి సమర్పించారు.వినతిని పరిశీలించిన కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి అర్హతలను పరిశీలించి బ్యాటరీ ట్రై సైకిల్ మంజూరు చేయాలని సూచించారు. అనంతరం వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు అవసరమైన ప్రక్రియ పూర్తి చేసి యాకయ్యకు బ్యాటరీ ట్రై సైకిల్‌ను అందజేశారు.ట్రై సైకిల్ అందుకోవడంతో తన రవాణా సమస్యకు పరిష్కారం లభించిందని, ఇకపై స్వతంత్రంగా పనులు చేసుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుచుకోగలనని యాకయ్య ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన వినతులను మానవీయ దృక్పథంతో పరిష్కరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సత్వర సహాయం అందించడంలో జిల్లా పరిపాలన ప్రత్యేక చొరవ చూపుతోందని అధికారులు పేర్కొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే
# ప్రభుత్వ ఉద్దేశము

* జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం బొట్టుగూడలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతులను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ,రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించాలన్న ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా పాఠ్యపుస్తకాలు ,మధ్యాహ్న భోజనంతోపాటు, ఉదయం అల్పాహారం కూడా అందించనున్నానని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులకు త్వరలోనే నూతన యూనిఫామ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లాలో మూతపడ్డ కొన్ని ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించాల్సిందిగా సర్పంచులు అడుగుతున్నారని, వాటిని కూడా ప్రారంభిస్తామని, పాఠశాలలు, హాస్టల్లో చిన్న చిన్న మరమ్మతులను చేపట్టి అన్నింటిని విద్యార్థులకు సౌకర్యంగా తీర్చిదిద్దినట్లు ఆయన వెల్లడించారు.జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, పాఠశాల యాజమాన్యం, స్థానిక కార్పొరేటర్ తదితరులు ఉన్నారు..

# కల్నల్ సంతోష్ బాబు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

* ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: కల్నల్ సంతోష్ బాబు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశ సేవ కై , మాతృ భూమి రక్షణ కు ముందుకు రావాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు ఆరవ వర్ధంతి వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ సంతోష్ బాబు చౌరస్తాలో ఆయన విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పూర్వ సైనికుల ఆధ్వర్యంలో సంతోష్ బాబు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం . ఆర్మీ సంప్రదాయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్నల్ సంతోష్ బాబు సతీమణి సంతోషి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, కల్నల్ శ్రీనివాసరావు రిటైర్డ్, ఎక్స్ సర్వీస్ మెన్ మేజర్ బిఎస్ఎన్ స్వామి, సుబేదార్ నీరజ్ దుబె రిటైర్డ్, హవల్దార్ సాగర్ దులాసి, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెబల్ శ్రీను, మన్నెం మల్లేష్ యాదవ్, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, రుక్మారావు, పాండు రంగాచారి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు,తోట శ్యామ్ ప్రసాద్, బిక్కుమళ్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, సోమ ప్రవీణ్ , బెలిదె శ్రీనాధ్, ఎన్ సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 18న వనమహోత్సవం

* పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్లగొండ.ప్రజాస్ఫూర్తి : ఈనెల 18 న రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. సోమవారం నుండి పాఠశాలలు పునః ప్రారంభమైనందున పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక అధికారులు పాఠశాలలపై సమీక్షించాలని, రాష్ట్రప్రభుత్వం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే పాఠశాలలు, హాస్టళ్లలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని, ముఖ్యంగా హాస్టల్లలో విద్యార్థులకు భోజనానికి సంబంధించిన టెండర్లు అన్నింటిని పూర్తి కాగానే వర్క్ఆర్డర్ ఇచ్చి అవసరమైన సామాగ్రి తెప్పించుకోవాలన్నారు. యూనిఫార్మ్ క్లాత్ రాగానే కొత్తవారికి కూడా కొలతలు తీసుకొని యూనిఫార్మ్ కుట్టించే ఏర్పాటు చేయాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న అన్ని శాఖలు పెద్ద ఎత్తున మొక్కలు నాటెందుకు చర్యలు తీసుకోవాలని, అంతేకాక సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలన్నారు. అటవీ శాఖ ద్వారా రెండు లక్షల 80000, డిఆర్డిఓ ,పంచాయతీరాజ్ ద్వారా 31 లక్ష, వ్యవసాయ, మున్సిపల్, రెవిన్యూ ,తదితర శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు అన్ని శాఖలు నూరు శాతం లక్ష్యాలు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. కాగా సోమవారం నాటి జిల్లా స్థాయి ప్రజావాణి కి రెవిన్యూ శాఖకు 55, ఇతర శాఖలకు 80 ఫిర్యాదులు వచ్చాయి. ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ దశరథ నాయక్, డి ఎఫ్ఓ రాజశేఖర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఇతర అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## గతంలో తీసినటువంటి
# ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలి



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : గతంలో తీసినటువంటి ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని పర్యావరణ ప్రేమికుడు కె.రవీందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జోనల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు తీయకపోతే భవిష్యత్తులో 3 వేల అడుగుల బోరువేసిన మూడు చుక్కల నీరు రావని తెలియజేశారు. మూత్రం పోస్తే మూసి ఉన్నది దాటి పోతుందని ఎక్కడ చూసినా సిసి రోడ్లు, కాలికి మట్టి పంటని పరిస్థితి, మున్సిపాలిటీగా ఉన్నప్పుడు వందలాది ఇంకుడు గుంతలు తీయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సూరారం కాలనీ రామ్ లీలా మైదాన్ ఎదురుగా భారీ ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,వాటిపై మట్టి పోసినారు,వాటిని తొలగించాలన్నారు. ఇలాంటి ఇంకుడు గుంతలు సర్కిల్ పరిధిలో చాలా ఉన్నాయి వాటిని పరిశీలించి పునరుద్ధరించాలని కోరారు. ఇంకుడు గుంతలు లేని అపార్ట్మెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం పడ్డప్పుడు ఒక్క చుక్క నీరు కూడా బయట రాకుండా అపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. వారికి మెట్రో వాటర్ కనెక్షన్ కట్ చేయాలని సూచించారు. వారాంతపు సంతలలో ఫంక్షన్ హాల్లో హోటళ్లలో నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు , ప్లాస్టిక్ తో తయారైన ఇస్తరాకులు, వాడకుండా ఫంక్షణాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. అనంతరం గాజుల రామారం సర్కిల్ కమిషనర్ కు కూడా వినతిపత్రం అందజేశారు. జోనల్ కమిషనర్, మరియు గాజుల రామారం,ఉప కమిషనర్ స్పందిస్తూ వెంటనే ఫంక్షన్ హాల్ వారికి నోటీసులు ఇస్తామని నాణ్యతలేని ప్లాస్టిక్, కవర్లు, ఇస్తరాలను నివారిస్తామ ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి అఖిల్, భాషా భాయ్, అనీఫ్, విక్రమ్ రెడ్డి,తిరుమల కాలనీ అధ్యక్షులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు,

# ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి

* జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ప్రజల నుండి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సమగ్రంగా విచారణ జరిపారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత,సామాజిక, భూవివాదాలు, మోసాలు,వేధింపులు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, బాధితులకు న్యాయం జరిగే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణిద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించాలని, ప్రతి వినతిదారునికి ఫిర్యాదు పురోగతిపై సమాచారం అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం ద్వారా పోలీసు వ్యవస్థపై విశ్వాసం మరింత పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం,బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకమైన వ్యవస్థను అమలు చేయడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు

## ప్రజావాణితో భూ వివాదానికి ముగింపు..
# కలెక్టర్ చొరవతో రైతుకు న్యాయం



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వ హిస్తున్న ప్రజావాణి కార్యక్రమం మరోసారి ఫలితాన్ని చూపించిం ది. ఏళ్ల తరబడి పెండింగ్ లోఉన్న భూ వివాదాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవ తో పరిష్కరించి రైతుకు న్యాయం చేశారు. మండలం లోని శామీర్పేట్ గ్రామానికి చెందిన బడుక రాంచందర్‌కు సంబంధించిన 23 గుంటల భూమి కొన్ని సంవత్సరాల క్రితం అక్రమంగా తన అన్న బిడ్డ పేరు మీదకు బదిలీ కావడంతో ఆయన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుమా ర్లు అధికారులను ఆశ్రయించినా సమస్యకు పరిష్కారం లభించక పోవడంతో ఇటీవల నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతి పత్రం సమర్పించారు. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్ వెంటనే రెవెన్యూ అధికారులకు సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు భూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసు కోవడంతో భూమి సమస్యకు పరిష్కారం లభించింది. దింతో సోమవారం ప్రజావాణి కార్య క్ర మం లో పాల్గొన్న రాంచందర్ జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలి పారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురు చూస్తు న్న సమస్యకు ముగింపు లభించడం తన కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందన్నారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని వేగంగా పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని రాంచందర్ పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందుతుందనే విశ్వాసాన్ని ఈ ఘటన మరింత బలపరిచిందని స్థానికులు అభిప్రయపడ్డారు.

# మాజీ సైనికుల సంక్షేమం కోసం కృషి

ప్రజాస్ఫూర్తి, నల్గొండ : జిల్లాలోని మాజీ సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని వారికి అన్ని రకాల బెనిఫిట్స్ అందజేయడానికి పనిచేస్తామని మాజీ సైనికుల సంక్షేమ సంచాలకులు బి గ్రేడ్ డియర్ ఎన్ ఆర్ బాబు, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా సైనిక సంక్షేమాధికారి వనజ,జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్ పాపిరెడ్డిలు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీ సైనికుల సంక్షేమ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సైనికుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. మాజీ సైనిక సంక్షేమ అధ్యక్షుడు కత్తి భాస్కర్ రెడ్డి కార్యదర్శి సత్యనారాయణ రాజు కోశాధికారి రాములు ఉపాధ్యక్షులు కోటేష్ సమీర్ సిహెచ్ దామోదర్ నరసింహ సుధాకర్ లక్ష్మీనారాయణ మారోజు లింగయ్య నేచర్ భాస్కర్ ఎండి హరిధ్ఖాన్ కేశవులు రామచంద్రయ్య మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



జనగామ,ప్రజాస్ఫూర్తి : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్య మని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా సమీ కృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోం తో కలి సి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీక రించారు.ఈ సందర్భంగా మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సమస్యలను అధికారులు సానుకూల దృక్పథం తో వినాలని, అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి సత్వర పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కలె క్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 532 దరఖాస్తులు అందగా, వాటిని వర్గీ కరించి సంబంధిత శాఖల ద్వారా పరి ష్కరించాలని సూచించారు. ప్రజావాణి లో గ్రామ రహదారి పునరుద్ధరణ,ఇంటి నిర్మాణానికి మొరం అనుమతి, చెరువు కట్టపై ముళ్ల చెట్ల తొలగింపు, ప్రభుత్వ పాఠశాల సమీపంలో నిర్మించిన మంగ ళి డబ్బా తొలగింపు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు వంటి సమస్యల పై పలువు రు వినతులు సమర్పించారు. కార్యక్ర మంలో జెడ్పీ సీఈఓ రంగా రావు,గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన
# హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్




గరిడేపల్లి , ప్రజాస్ఫూర్తి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్ ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ సిద్ధార్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ జంగయ్య హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ యోగి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు మేకపోతుల అఖిల్ పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరావు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు




గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు అని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడీ కేంద్రాలను ఉత్సాహ పూరితంగా,పిల్లల, తల్లి తండ్రులు మధ్య పండగ వాతావరణం లో ఘనంగా సోమవారం గరిడేపల్లి మండలం లోని గానుగబండ, అంగన్వాడీ పాఠశాలలను ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని, తల్లి తండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాల కు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు తొలి మెట్టని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చదువుతో పాటు, ఆట పాటలు, మరియు వారి ఆరోగ్యానికి కావలసిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ,మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ, పిల్లలలో పౌష్టికాహార లోపం లేకుండా చూస్తున్నామని, దీనిని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ, అమరవరపు సత్యవతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ, నాగమణి, తో పాటు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్‌గా మాజీద్ ఆఫ్సర్

జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మాజీద్ ఆఫ్సర్‌ను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ వి భాగం చైర్మన్‌గా నియమిస్తూ తెలంగా ణ కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ ఇర్ఫాన్ అలీ నియామక పత్రాన్ని విడు దల చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాజీద్ ఆఫ్సర్ మాట్లాడుతూ మైనారిటీ వర్గాల సంక్షేమం, పార్టీ బలో పేతం కోసం కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. తన పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ ఇర్ఫాన్ అలీ, టీపీసీసీ అధ్యక్షులు మహే ష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ వ్య వహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞ తలు తెలిపారు. ఆఫ్సర్ నియామకం తో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాల ను సద్వినియోగం చేసుకోవాలి

* సర్పంచ్ కూకట్ల రాజు.



లింగాల ఘణపురం / జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం కుందారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు బిట్ల రవిశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు, ఏఏ పీసీ చైర్‌పర్సన్ కొంగరి సుమలత ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా సర్పం చ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని, పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్ మాట్లాడుతూ పాఠశా లలో ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ తరగతులు, ఆటపాట లతో కూడిన విద్యా విధానం అం దుబాటులో ఉన్నాయని తెలిపా రు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను వినియోగించుకుని విద్యలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అలాగే వార్డు సభ్యులు బైరు శ్రీకాంత్, జక్కుల రంజిత్, సజ్జన ఉదయ్, మరిపల్లి సంధ్యా రాణి, మహమ్మద్ అస్లాం పాష, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

* స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 75 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 49, ఉపాధి కల్పన 4, సర్వే ల్యాండ్ 4, హౌసింగ్ 4, జిల్లా పరిషత్ 4, విద్య శాఖ 2 , గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీ 2, సంక్షేమ శాఖ, సివిల్ సప్లై , అటవీ , ఎస్సీ వెల్ఫేర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జడ్పీ సీఈవో శోభారాణి ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చట్టపరమైన పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం

* జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : , ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును విచారించి, చట్టపరమైన పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ వివరించగా, ఆమె ప్రతి ఫిర్యాదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ విషయాలపైన అందిన ఫిర్యాదులపైన బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించాలని,ఎల్లప్పుడూ ప్రజల నుండి పోలీస్ అధికారులు ఫిర్యాదులు తీసుకొని, ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును విచారించి, చట్టపరమైన పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వివిధ విషయాలపైన అందిన ఫిర్యాదులపైన బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో నేరుగా జిల్లా ఎస్పీ సంప్రదించాలని,ఎల్లప్పుడూ ప్రజల నుండి పోలీస్ అధికారులు ఫిర్యాదులు తీసుకొని, ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎస్పీ గాతెలియజేయడం జరిగింది.

# డ్రగ్స్, గంజాయి అరికట్టాలని డీఎస్పీ మధుసూదన్ రెడ్డికి వినతి

- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ పట్టణంలో డ్రగ్స్, గంజాయి వాడకం పెరుగుతోందని, బెల్ట్ షాపులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చర్యలను అరికట్టి యువతను రక్షించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎస్పీ మధుసూదన్ రెడ్డికి సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణాను పూర్తిగా అణిచివేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం బెల్టు షాపుల విక్రయదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చౌటుప్పల్ పరిసర ప్రాంతాలు అంతర్రాష్ట్ర గంజాయి రవాణాకు ప్రధాన మార్గంగా మారుతుండటంతో పోలీసులు ప్రత్యేక నిఘా, తనిఖీలను ముమ్మరం చేశారని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, కాంట్రాక్టర్లు వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలన్నారు. అనంతరం డిఎస్పి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ లకు వినతిపత్రం సమర్పించారు. ఇట్టి విషయంపై డిఎస్పి సానుకూలంగా స్పందించి డ్రగ్స్ మాఫియ పై ఉక్కు పాదం మోపుతానని హామీ ఇచ్చారు.

# హోటళ్లపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

* నిబంధనలు ఉల్లంఘించిన హోటళ్లకు హెచ్చరికలు, చర్యలు

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని పలు హోటళ్లలో మున్సిపల్ కమి షనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులుకలిసి ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. హోటళ్లలో పరిశుభ్ర త, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, లైసెన్సులు తదితర అంశాలను పరిశీ లించారు. తనిఖీల సందర్భంగా నిబం ధనలు పాటించని కొన్ని హోటళ్ల యాజ మాన్యాలను అధికారులు గుర్తించి హె చ్చరికలు జారీ చేశారు. ఆహార భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల ని, వినియోగదారుల ఆరోగ్యంతో చెల గాటం ఆడుతూ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అక్షయ, రెడ్ బకెట్ హోటళ్లకు జరిమానాలు విధించగా పరిశుభ్రత ఆహార భద్రత ప్రమాణాలు పాటించక పోవడతో శ్రీ రామ్ హోటల్ ను అధికారులు సీజ్ చేశారు. ప్రజల కు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దే శమని అధికారులు తెలిపారు. భవిష్య త్తులో కూడా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే అంత వరకు ఇలాం టి తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# ఇన్చార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సర్వదేవ్ దీపారాణికి ఘన సన్మానం




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్చార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితురాలైన సర్వదేవ్ దీపారాణిని బార్ అసోసియేషన్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్ మాట్లాడుతూ కక్షిదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పేదలకు న్యాయం అదే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి మక్తాల నరసింహ, కల్చరల్ సెక్రెటరీ దేశగాని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు నకిరెకంటి జ్యోతి, ఎండి ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్, మాజీ అధ్యక్షుడు బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, కానుగులు వెంకటయ్య, జల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, పాల పరమేష్, గంగాదేవి రవీందర్, రాఘవేంద్ర, లింగస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రంగు గౌన్‌లో మిల్కీ బ్యూటీ మెరుపులు!



తమన్నా భాటియా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పసుపు రంగు ఆఫ్-షోల్డర్ గౌన్‌లో సిల్వర్ ఎంబ్రాయిడరీ వర్క్‌తో తమన్నా రాజసం ఉట్టిపడేలా కనిపిస్తూ అందరినీ కట్టిపడేస్తోంది. కెమెరా ముందు ఆమె ప్రదర్శిస్తున్న ఆత్మవిశ్వాసం, గ్లామర్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. 15 ఏళ్ల వయసులోనే సినీ ప్రయాణం మొదలుపెట్టిన తమన్నా, 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో హిందీలో, 'శ్రీ'తో తెలుగులో, 'కేడీ'తో తమిళంలో అరంగేట్రం చేశారు. 'హ్యాపీ డేస్', 'కుమారి' చిత్రాలతో స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్న ఈ బ్యూటీ, 'బాహుబలి' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 'అయాన్', 'సిరుతై', '100% లవ్' వంటి ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఇటీవల 'స్త్రీ 2', 'రైడ్ 2' వంటి సినిమాల్లో స్పెషల్ అప్పియరెన్స్‌తో అలరించిన తమన్నా, ప్రస్తుతం 2026లో భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి నటిస్తున్న 'వ్వాన్ - ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' ఆగస్ట్ 28న విడుదల కానుండగా, 'నో ఎంట్రీ 2', అజయ్ దేవగన్‌తో 'రేంజర్', జాన్ అబ్రహం హీరోగా రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఒక చిత్రం, 'రాగిణి 3' వంటి క్రేజీ ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉన్నాయి. తన కెరీర్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు అదే గ్లామర్, స్టార్‌డమ్‌ను కొనసాగిస్తూ ఇండియన్ సినిమా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా తమన్నా దూసుకుపోతోంది.





అందమైన గ్రీన్ మరియు రెడ్ శారీలో సంప్రదాయ ఆభరణాలతో సమంత రూత్ ప్రభు మెరిసిపోతున్నారు. 2010లో 'ఏ మాయ చేశావే'తో సినీ ప్రస్థానం మొదలుపెట్టిన సమంత, తన నటనతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఆరోగ్య సమస్యలను అధిగమించి, 'సిటాడెల్: హనీ బన్నీ'తో ఘనమైన రీఎంట్రీ ఇచ్చారు. తాజాగా ఆమె స్వయంగా నిర్మించి, నటించిన చిత్రం 'మా ఇంటి బంగారం' జూన్ 19, 2026న విడుదల కానుంది. అలాగే 'రక్త్ బ్రహ్మాండ్' వంటి పలు క్రేజీ ప్రాజెక్టులతో సమంత దూసుకుపోతున్నారు.

# నటి ఫర్హీన్-మనోజ్ ప్రభాకర్ రహస్య వివాహం!



ఒకప్పుడు బాలీవుడ్లో మాధురీ దీక్షిత్ పోలికలతో ఆకట్టుకున్న నటి ఫర్హీన్, కెరీర్ పీక్ స్టేజ్లో ఉన్నప్పుడే అందరికీ షాక్ ఇచ్చారు. 'జాన్ తేరే నామ్', 'సైనిక్' వంటి చిత్రాలతో స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్న ఆమె, వివాదాస్పద క్రికెటర్ మనోజ్ ప్రభాకర్ ప్రేమలో పడ్డారు. అప్పటికే పెళ్లయిన మనోజ్తో ఆమె రహస్య వివాహం చేసుకోవడం అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ప్రేమించిన వ్యక్తి కోసం తన కెరీర్ ను త్యాగం చేసిన ఫర్హీన్, ఆ తర్వాత వెండితెరకు పూర్తిగా గుడ్ బై చెప్పి గృహిణిగా మారిపోయారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.